

TGTEL/25/A1713

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 5 జూన్ 2026 | వెల : 4/-

## కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా

# లక్ష ఎకరాలకు సాగునీరు

- పాలమూరు పర్యటనలో రేవంత్ రెడ్డి
- కాౖత్రేవుపల్లి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన
- కాౖత్రేవుపల్లిలోని మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు



హైదరాబాద్

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతుల పరిశీలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట-కొడంగల్, పాలమూరు-రంగారెడ్డితో - మిగతా3లో

వ్యవసాయ శాఖ ఆస్తుల రక్షణకు

## ఐఏఎస్‌లతో కమిటీ

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఎల్- నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి
- అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ
- కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం
- తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ

విధానం దేశానికి ఆదర్శం



హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్- నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం - మిగతా3లో



## నేటి నుంచి భూముల ధరల పెంపు

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయి
- ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయి
- భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం
- ఇక నుంచి సబ్ రిజిస్ట్రర్లకు ఫుల్ పవర్స్ కట్ చేశాం
- వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయి

## భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్


- అనుమానితుల గుర్తింపు
- ఆరోగ్య శాఖ అప్రమత్తం
- కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తం
- ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే



## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?

- వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది.
- దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు
- డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది.
- జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం





# భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్

ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లోనూ వైరస్ కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.



**భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ**

ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.

**ఎయిర్?పోర్టుల్లో కఠిన తనిఖీలు**

అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి.

మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

ఇదిలా ఉండగా, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. సూడాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా అతడికి ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన వైద్యసిబ్బంది, అతన్ని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి జజవీదికి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ప్రతిపక్షాల సమావేశానికి డీఎంకే దూరం

దిల్లీ వేదికగా జూన్ 8న జరగనున్న 'ఇండి' కూటమి భేటీకి డీఎంకే దూరంగా ఉండనుంది. ప్రతిపక్షాల ఐక్యతను చాటేందుకు ఇండి కూటమి నేతలు జూన్ 8న దేశ రాజధానిలో సమావేశం కానున్నారు. అయితే, తమిళనాడులో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో డీఎంకేకు సంబంధాలు క్షీణించాయి. ఫలితంగా ఈ భేటీకి డీఎంకే నేతలు దూరంగా ఉండనున్నారు. ఈ సమావేశంలో సుమారు 17 ప్రతిపక్ష పార్టీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ భేటీలో చట్టసభల లోపల, బయట అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయ్ నేతృత్వంలోని టీవీకేతో చేతులు కలపడం డీఎంకేకు ఆగ్రహం తెప్పించింది. ఇరు పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇండి కూటమి భేటీకి, డీఎంకే గైర్హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

మరోవైపు కూటమితో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఆమెతో పాటు ఇటీవల దాడికి గురైన టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొనే అవకాశం ఉంది. వీరితో పాటు పలు రాష్ట్రాల సీఎంలు, సీనియర్ నేతలు సమావేశానికి హాజరుకానున్నారు.



**'మా కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి'**

అయితే, తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు చేసిన ద్రోహానికి తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని డీఎంకే తెలిపింది. "డీఎంకే పార్టీ కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి గౌరవం ఇస్తున్నాం. ముఖ్యంగా కాంగ్రెస్ పాల్గొంటున్న సమావేశం కావడంతో జూన్ 8న దిల్లీలో జరగనున్న ఇండి కూటమి సమావేశంలో డీఎంకే పాల్గొనదు. అయితే, ఈ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ, సమావేశంలో పాల్గొనే ఇతర పార్టీలు దేశ శ్రేయస్సుకు సంబంధించిన ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే, వాటిపై ఎప్పటిలాగే తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుంది" అని డీఎంకే పేర్కొంది.

**ఇకపై మేం ఇండి కూటమిలో భాగస్వాములం కాదు!**

మరోవైపు, తాము ఇకపై ఇండి కూటమిలో భాగస్వాములం కాదని, అందుకే ఈ సమావేశానికి హాజరుకావడం లేదుని డీఎంకే నాయకుడు టీకేఎస్? ఇళంగోవన్ పేర్కొన్నారు. డీఎంకేతో తమ బంధాన్ని తెంచుకుంటున్నామని కాంగ్రెస్ స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని తెలిపారు.

"తాము టీవీకేతో కలిసి ముందుకు సాగుతున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా టీవీకేతోనే కలిసి పోటీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీని అర్థం వారు ఇకపై మాతో లేరని. అలాంటప్పుడు మేము ఇండి కూటమిలో ఎలా కొనసాగగలం? అందుకే మేము ఈ సమావేశానికి వెళ్లడం లేదు. కూటమిలో భాగంగా పోటీ చేసి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేలు వారి వెంట ఉన్నారు. మేం వారికి ఒక రాజ్యసభ స్థానాన్ని కూడా కేటాయించాం. ఇన్ని చేసిన తర్వాత కూడా, ఆ ఎమ్మెల్యేలు కనీసం వచ్చి మా నాయకుడికి కృతజ్ఞతలు కూడా తెలుపలేదు. తాము టీవీకేతో వెళ్తున్నామని, ఇకపై డీఎంకేతో తమకు పొత్తు లేదని వారు ప్రకటించారు. సహజంగానే, ఇది మా కార్యకర్తల మనసులను తీవ్రంగా గాయపరిచింది. వారి గెలుపు కోసం మా కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. 28 నియోజకవర్గాల్లో వారు కాంగ్రెస్ అభ్యర్థుల కోసం శ్రమించారు. అందుకే మేం సమావేశంలో పాల్గొనం. అసలు ఇండి కూటమిలోని ఎన్ని పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయో వేచి చూద్దాం" అని ఇళంగోవన్ పేర్కొన్నారు.

**లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవనున్న డీఎంకే!**

ఇదిలా ఉండగా, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి డీఎంకేకు అనుమతి లభించింది. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం నుంచి అనుమతి లభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామి కావటంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో కాంగ్రెస్ తమ మిత్రపక్షం కానందున లోక్‌సభలో తమ ఎంపీల సీటింగ్‌ను మార్చాలని గతనెలలోనే లోక్‌సభ సెక్రటేరియట్‌ను డీఎంకే కోరింది.

# మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

నీట్ విద్యార్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేపదే జరుగుతున్న పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయని మండిపడ్డారు. మోదీ హయాంలో నాశనమైన విద్యా వ్యవస్థకు భారతదేశ యువ తరం మూల్యం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే నీట్ అభ్యర్థిని నీట్ అక్రమాలపై మానసికంగా ఒత్తిడికి గురై నాగపుర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఆకాంక్ష డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆశపడింది. ఓ సాధారణ రైతు అయిన ఆమె తండ్రి, కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 3లక్షల అప్పు తీసుకున్నారు. నాగపుర్‌లో ఆమె శిక్షణ తరగతులకు వెళ్లేందుకు వీలుగా తండ్రి వంటవాడిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. పరీక్ష రద్దు కావటాన్ని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు, అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోర పాపం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ తన పదవిలో గట్టిగా పాతుకుపోయి ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు న్యాయం లేదు." ఇదిలా ఉండగా, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) నిర్వహించాల్సిన నీట్ (యూజీ) 2026 పరీక్షను మే 12న రద్దు చేశారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆరోపణలపై స్పందించిన ప్రతిపక్షాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్? చేశాయి. అయితే, నీట్? పరీక్షను తిరిగి జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వ్యవహారంలో సీబీఐ అధికారులు ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఐదుగురి నిందితులకు జూన్ 2 వరకు ఉన్న కస్టడీని 15 వరకు పొడిగిస్తూ మంగళవారం దిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మంగీలాల్ ఖటిక్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్, యశ్ యాదవ్, ధనుంజయ్ లోఖండేల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ సీబీఐ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ అజయ్ గుప్తా అంగీకరిస్తూ తీర్పును వెలువరించారు. మరోవైపు, నీట్ యూజీ పునఃపరీక్షకు చదువుకోవడానికి పుస్తకాలు కావాలని కోరుతూ, పేపర్ లీక్ నిందితుడు యశ్ యాదవ్ దాఖలు చేసి న దరఖాస్తును మంగళవారం రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు నిందితుడి తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

**ప్రధాన సూత్రధారి నివాసం కూల్చివేత**

ఇక, నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పీవీ కులకర్ణి నివాసంపై మహారాష్ట్ర మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బీడ్‌లోని షాహునగర్‌లో గతంలో తన పూర్వీకులు ఉన్న ఇంటి స్థలంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఇటీవల పేపర్‌లీక్ వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో ఆ కట్టడంపై స్థానిక మునిసిపల్ అధికారులు దృష్టి సారించి సర్వే నిర్వహించగా, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆయనకు నోటీసులు జారీ చేశారు. అనంతరం బుల్డోజర్‌తో ఆ ఆక్రమణలను తొలగించారు.

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?



**ఢిల్లీ:** పార్లమెంట్ ముందుకు మరోసారి డీలిమిటేషన్ బిల్లు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు మారాయి. డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, తమ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉంటే వ్యతిరేకించాల్సిన అవసరం లేదని డీఎంకె వర్గాలు అంటున్నాయి. డీఎంకే నేతలతో అంతర్గతంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వాజ్‌పేయి మంత్రివర్గంలో డీఎంకే భాగస్వామిగా ఉంది. తమిళనాడులో డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ గుడ్‌బై చెప్పడంతో పరిణామాలు మారాయి. డీ లిమిటేషన్ బిల్లుకు పలువురు టీఎంసీ ఎంపీలు కూడా సహకరించే అవకాశం ఉంది. డీఎంకే, టీఎంసీ పార్టీలకు లోక్ సభలో 50 మంది ఎంపిలు ఉన్నారు. దేశవ్యాప్తంగా 50 శాతం లోక్ సభ, 50 శాతం అసెంబ్లీ సీట్లు పెంచేలా డీ లిమిటేషన్ బిల్లును రూపొందించారు. గత ప్రత్యేక సమావేశాల్లో 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం ఉంది. వర్షాకాల సమావేశాల తొలి వారంలో జేపీసీ నివేదికను వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ ప్రవేశపెట్టనుంది. రెండు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదనలు ఉన్నాయి

## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల

ఢిల్లీ: బీజేపీ రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీష్ అగర్వాల్, గుజరాత్ నుంచి రాజుభాయ్ శుక్లా, ముకేశ్ భాయ్ రత్వ, మాన్సింగ్, జితేంద్ర మేక్జి భాయ్, మణిపూర్ నుంచి శారదా దేవి, రాజస్థాన్ నుంచి ఆల్క గుర్జర్, సతీష్ పునియా ,ఒడిశా నుంచి దేభాషిస్ సమంతరే, లు పోటీ చేయనున్నట్లు పార్టీ ప్రకటించింది. కాగా ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదే రోజున ఫలితాలుంటాయి. దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ దాఖలుకు జూన్ 8 చివరితేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 11 వరకూ విత్‌డ్రాకు సమయముంటుంది. జూన్ 20తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తోంది

## దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు



దిల్లీ మాలవీయ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదం దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

**దట్టమైన పొగ, ఊపిరాడకపోవడం వల్లే అత్యధిక మరణాలు**

ఇదిలా ఉండగా, దర్యాప్తు సమయంలో భవనం భద్రతా, మౌలిక సదుపాయాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

**చట్టవిరుద్ధంగా హోటల్‌లో అదనపు అంతస్తులు నిర్మించిన యజమాని**

మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన దిల్లీ పోలీసులు మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ జై మిశ్రాను పట్టుకునేందుకు 5 బృందాలు గాలిస్తుండగా మిగిలిన 5 బృందాలు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నాయి. బుధవారం హోటల్ యజమాని లవ్‌కేశ్ శర్మ అరెస్టుకు ముందు దేశం విడిచి పారిపోకుండా ఆయనతో పాటు ఆయన భార్యపై ముందస్తు చర్యగా పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. మొదట 2 అంతస్తులతో మాత్రమే హోటల్ ప్రారంభించిన యజమాని, ఆ తర్వాత చట్టవిరుద్ధంగా అదనంగా మరో రెండున్నర అంతస్తులను నిర్మించినట్లు విచారణలో తేలింది. మరోవైపు ఇప్పటివరకు ఐదుగురు మృతులను గుర్తించారు దర్యాప్తు అధికారులు. మిగిలిన బాధితుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. వారిని గుర్తించేందుకు పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మృతుల శరీరాలపై తీవ్రమైన కాలిన గాయాలు లేవని చెప్పాయి. ఘటనా స్థలంలో లభ్యమైన పాస్‌పోర్టుల ఆధారంగా విదేశీయుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. ఆ గెస్ట్ హౌస్‌లో బస చేస్తున్న విదేశీయుల్లో అధిక శాతం మంది వైద్య వీసాలపై భారతదేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌస్‌లో ప్రతి నెలా సుమారు 80 మంది విదేశీయులు బస చేసేవారని తెలిపాయి. నిబంధనల ప్రకారం, విదేశీ అతిథుల కోసం సి-ఫారమ్‌లను క్రమం తప్పకుండా నింపి ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఖీ==హా)కు సమర్పించేవారు. సమర్పించిన తర్వాత, విదేశీయుల వివరాలు దిల్లీ పోలీసు వ్యవస్థలో కూడా నమోదు చేస్తారు. దిల్లీలోని మాలవీయ నగర్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 21 మంది మరణించారు. వారిలో 11 మంది విదేశీయులు ఉన్నారు. రక్షించిన 58 మందిలో 35 మంది చికిత్స పొందుతున్నారు. 19 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

# ఖజానా ఖాళీ...

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సర్కార్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. అవును. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్ ఇదే స్పష్టం చేస్తోంది. లోటు బడ్జెట్‌తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు కాగ్ స్పష్టం చేసింది. హామీల అమలుకు ఆర్థిక స్థితి అడ్డంకిగా మారుతోంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇస్తే..వాటిని అమలు చేయడం ఇప్పుడు సర్కార్‌కు సవాల్‌గా మారింది. బడ్జెట్ అంచనాలకు..వాస్తవాలకు పొంతన లేని పరిస్థితి. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి 100 రూపాయలు ఆదాయం వస్తే దాదాపు 108 రూపాయలు ఖర్చు అవుతుంది. దీని కోసం ప్రతినెల అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో కేవలం రెండున్నర ఏళ్లలోనే 4.14 లక్షల కోట్ల అప్పులను తెచ్చింది సర్కార్. గతంలో ఉన్న అప్పులకు..అసలు, వడ్డీలు కట్టలేక నడ్డి విరుగుతుంటే..మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లుగా కొత్తగా అవుతున్న లక్షల కోట్ల అప్పులు రేవంత్ ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. అటు సంక్షేమాన్ని.. ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాటపడుతుంటే..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారుతోంది. దీంతో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు?కొత్త కొత్త పనులు, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తూ సర్కార్ ముందుకెళ్తోంది. వాస్తవంగా ప్రతి నెల జీతాలు, పెన్షన్లు, అసలు, వడ్డీల చెల్లింపు, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఇతర చెల్లింపులు అన్ని దాదాపు 18 వేల నుంచి 20 వేల కోట్ల వరకు ఖర్చవుతుంది. కానీ వాస్తవ రాబడి మాత్రం కేవలం 16 నుంచి 18 వేల కోట్లలోపే ఉంటుంది. అంటే దాదాపు ప్రతి నెల సగటున రూ.2,250 కోట్ల లోటు సర్కార్‌కు సవాల్ గా మారుతోంది. ప్రభుత్వం శక్తికి మించి కార్యక్రమాల అమలుకు, కొత్త అభివృద్ధి పనులను చేపట్టడం.. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లుగా తయారైంది పరిస్థితి. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో వివిధ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలలకో, సంవత్సరానికో పరిస్థితి కుదుట పడుతుందని భట్టి తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యేల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ప్రభుత్వం ఎప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందో? ఖజానా ఎప్పుడు కళకళలాడుతుందో? అప్పులు తీసుకునే అవసరం తగ్గుతుందో లేదో అనేది చూడాలి.

# కొండాపూర్ కిమ్స్ వైద్యులు ఘనత

## అరుదైన లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీ సక్సెస్




గతంలో పాంక్రియాటిక్ శస్త్రచికిత్స జరిగిన వ్యక్తికే అరుదైన లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీని కొండాపూర్? కిమ్స్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీకు సంబంధించిన వివరాలను శస్త్రచికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.సీ.హెచ్.నవీన్ కుమార్ తెలిపారు.

**మరో శస్త్రచికిత్స అవసరమైంది :** హైదరాబాద్ నగరానికి చెందిన ఓ 52 ఏళ్ల మహిళ గతంలో క్రానిక్ కాల్సిఫిక్ ప్యాంక్రియాటిటిస్‌కు ఓపెన్ శస్త్రచికిత్స చేయించుకున్నారని నవీన్? కుమార్ పేర్కొన్నారు. అదే రోగికి ఇప్పుడు లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీ చేసి ప్రాణాలు కాపాడామని ఆయన వెల్లడించారు. రోగి అప్పటికే లేటరల్ ప్యాంక్రియాటికోజేజునోస్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారని చెప్పారు. అయితే ఆమె పచ్చకామెర్లు (జాండిస్), వాంతులతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. సమగ్ర వైద్య పరీక్షల అనంతరం, ప్యాంక్రియాస్‌లో మిగిలిన రాళ్లు (రిమ్నెంట్ ప్యాంక్రియాటిక్ స్టోన్స్) డ్యూడెనమ్‌లో అడ్డంకిగా (డ్యూడెనల్ అబ్స్ట్రక్షన్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారని అన్నారు. దీనితో మరొక శస్త్రచికిత్స అవసరమైందని వివరించారు.

### ఆ సమస్యలు ఉండటంతో మరింత క్లిష్టం

గతంలో నిర్వహించిన ఓపెన్ శస్త్రచికిత్స కారణంగా శరీర నిర్మాణంలో మార్పులు రావడం, అంటుకునే కణజాలం (అడ్హీజన్స్) ఏర్పడటం వంటి సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీంతో ఈ శస్త్రచికిత్స అత్యంత క్లిష్టంగా మారిందని వెల్లడించారు. అయినప్పటికీ మినిమల్లి ఇన్వేసివ్ విధానాన్ని ఎంచుకున్నామని అన్నారు. లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స (ప్యాంక్రియాటోడ్యూడెనెక్టమీ)ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

### కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్

మునుపటి ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సలు చేసిన రోగుల్లో తిరిగి లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స చేయడం అత్యంత అరుదైన విషయమని ఆయన అన్నారు. శరీర నిర్మాణంలో మార్పులు, అంటుకునే కణజాలం, శస్త్రచికిత్స మార్గాల మార్పులు వంటి కారణాల వల్ల ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా సవాలుగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంలో, రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా గ్యాస్ట్రోఇంటెస్టినల్ కంటిన్యూయిటీని కొనసాగించేందుకు వైద్యులు ఒక కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్ చేపట్టారని వివరించారు. ఈ నూతన విధానమే శస్త్రచికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు.

### తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదు

గతంలో నిర్వహించిన ఓపెన్ ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్స తరువాత లాపరోస్కోపిక్ విధానంలో తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదైనదిగా అభివర్ణించారు. దీనికి ఖచ్చితమైన ప్రణాళిక, ఉన్నత స్థాయి నైపుణ్యం అవసరమని ఆయన అన్నారు. ఆపరేషన్ సమయంలో తక్షణ నిర్ణయాలు అవసరం అని తెలిపారు.

### ఈ శస్త్రచికిత్స విజయం అత్యంత అరుదు

శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా కోలుకొన్నారని డా.నవీన్ కుమార్ అన్నారు. వారం రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఆమె స్థితి స్థిరంగా ఉందని చెప్పారు. ఫాలోఅప్‌లో బాగానే ఉన్నట్లు వెల్లడించారు. మొదటగా శస్త్రచికిత్స చేసిన రోగిలో లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిన ఈ ఘటన చాలా అరుదైనదిగా ఆయన పేర్కొన్నారు. ఇది మినిమల్లి ఇన్వేసివ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సల్లో సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తోందని వెల్లడించారు.

# భద్రాచలం మన్యానికి ముప్పు ఎంత?'

పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరీ తీర ప్రాంతమైన భద్రాచలం మన్యానికి ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించకున్నా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఫుల్? రిజర్వాయర్ ట్యాంక్? లెవల్? (ఎఫ్?ఆర్?ఎల్) ఒకవేళ నీటి నిల్వ ద్వారా అవగతమవుతోంది. ప్రస్తుతం ఎఫ్?ఆర్?ఎల్? 135 అడుగులు (41.15 మీటర్లు) మేర ఉన్న సందర్భంలో వాటిల్లే నష్టాల గురించి సర్వే పనులు కొనసాగుతున్నాయి. ఒకవేళ (45.72 మీటర్లు) అంటే 150 అడుగుల వరకు ఎఫ్ఆర్?ఎల్? ఉంటే సంభవించే నష్టాల గురించి కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే ఈ విషయమై బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు కూడా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవోకు లేఖ రాశారు.

### కమిటీ ద్వారా పర్యవేక్షణ

ప్రాజెక్టులో ఎఫ్?ఆర్?ఎల్ స్థాయి 150 అడుగులకు చేరిందంటే భద్రాచలం దగ్గర సాధారణ రోజుల్లో కూడా 43 అడుగుల వరకు వరద ప్రవాహం పారుతుంటుంది. అంటే ఈ ఎత్తులో నీరు ప్రవహిస్తున్నప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఇప్పుడు ఇదే సమస్య సర్వత్రా కలవర పరుస్తోంది. దీంతో ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి పోలవరం వరదను పర్యవేక్షించనున్నారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద గురించి సర్కారుకు నివేదికలు పంపనుంది.

### అప్పుడు వానొస్తే పరిస్థితేంటి?

ప్రాజెక్టులో నీటి నిల్వ 150 అడుగుల మేర ఉన్నప్పుడు వానలు కురిస్తే అధిక ప్రాంతాలపై ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో రామాలయం మెట్ల దాకా నీరు ప్రవహించే ప్రమాదముందని చెబుతున్నారు. రాబోయే ఏడాది వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే దిశగా ఆంధ్రప్రదేశ్? సర్కారు ముందుకెళ్తోంది. అయితే, అనంతరం చోటుచేసుకునే పరిణామాలు ఎలా ఉండబోతున్నాయన్నదే అంతుపట్టడం



లేదు. భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ అధికారులు పర్యటించారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నారు.

### బాధితులకు పరిహారం అందించాలి

ఈ సమస్యను పరిష్కరించాలంటూ బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు ప్రాజెక్ట్ అథారిటీ సీఈవోకు లేఖ రాశారు. పోలవరం పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆటంకం గ్రామాలకే పరిమితం కాలేదనీ, పరిశ్రమలకూ బ్యాక్‌వాటర్ ముప్పు ఉందన్నారు. ముంపు బాధితులకు పరిహారం అందించి పునరావాసం కల్పించాలన్నారు. భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భద్రాచలంలోనే పోలవరం అథారిటీ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ప్రస్తుతం భద్రాచలంలో పర్యటిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బృందం అధికారులకు పినపాక, భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆ లేఖను అందజేశారు.

### ఓట్లు తొలిగే అవకాశం

2014లో రాష్ట్రాల విభజన సమయంలో ముంపు పేరిట పూర్తిగా ఐదు మండలాలు పాక్షికంగా రెండు మండలాలను ఏపీలో విలీనం చేయడంతో ఈ ప్రాంత స్వరూపం భౌగోళికంగా మారిపోయింది. భద్రాచలం శివారు పరిధికి సంబంధించిన రాజుపేటకాలనీ, శ్రీరాం నగర్? కాలనీలో కొంత భాగం పోలవరం జిల్లాలోని ఎటపాక మండలంలో కలిసిపోయాయి. అయితే ఈ ప్రాంతంలో ఉండే జనాభాలో కొందరికి రెండు రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదయ్యారు. ఓటర్ల ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో వందల సంఖ్యలో ఓటర్లు భద్రాచలం జాబితా నుంచి వైదొలిగే వీలుంది.

### 70 వేల కుటుంబాలు ఏపీకి

భద్రాచలం నియోజకవర్గానికి చెందిన కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం, ఎటపాక (భద్రాచలం రూరల్?) మండలాలు ప్రస్తుతం పోలవరం జిల్లాలో విలీనమయ్యాయి. వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు సైతం పోలవరం నియోజకవర్గంలో కలిసిపోయాయి. వీటితో పాటు బూర్గంపాడు మండలంలోని పలు గ్రామాలు చేరిపోయాయి. దీంతో పోలవరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన 70 వేల కుటుంబాలు ఆంధ్రప్రదేశ్?లో కలిసిపోయాయి.

### ప్రత్యామ్నాయంగా వీటిని చేపడితే

పోలవరం ప్రాజెక్టు ద్వారా సంభవించే ముప్పును నివారించేందుకు చర్యలు చేపట్టాలి.

భద్రాచలం నుంచి పినపాక నియోజకవర్గాల మధ్య ఉన్న గోదావరి వరద తట్టుకునేందుకుగానూ కరకట్టలు కట్టాలి. ఇప్పటికే ఉన్న వాటి ఎత్తును పెంచాలి.

వర్షాకాలంలో స్లూయూస్?ల దగ్గర వరద నీరు ప్రవహించదు. ఈ సమయంలో మోటార్ల ద్వారా నీటిని తోడేయాలి.

లోతట్టు ప్రాంత ప్రజలను మెరకకు తరలించి వారికి కాలనీలు నిర్మించాలి.

ఎక్కువగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

రహదారులపై ప్రవహించే వాగులపైన చప్టాలు నిర్మించాలి.

వంతెనలు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట రోడ్ల ఎత్తును పెంచాలి.

## కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

పాటు పెండింగ్ ప్రాజెక్టుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. రేపు పీఆర్ఎల్ఐ ప్రాజెక్టులోని ప్యాకేజీలను పరిశీలించుకుంటూ వచ్చిన అనంతరం జడ్చర్లలో భారీ బహిరంగ సభలో పాల్గోనున్నారు.

### బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించేందుకు సీఎం రేవంత్ పాలమూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇవాళ, రేపు మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు, పంప్ హౌస్‌లను పరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నారాయణ పేట జిల్లా మక్తల్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కొడంగల్ - నారాయణపేట ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత బ్రిడ్జి కమ్ బ్యారేజీలు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి, మంత్రులు కాట్రావుపల్లిలో ఎత్తిపోతల పథకం, ప్రతిపాదిత బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ వీక్షించారు. సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు కూడా మక్తల్ చేరుకున్నారు. సాయంత్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరూర్ మండలం గుడ్డందొడ్డి హెలిప్యాడ్ చేరుకున్నారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్, జవహర్ లాల్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఫేజ్-1 ను పరిశీలించారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్ ప్రస్తుత సామర్థ్యం 1.5 టీఎంసీలు కాగా 15 టీఎంసీలకు పెంచాలని ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై పరిశీలించారు. నెట్టెంపాడు ఫేజ్-1 పంప్ హౌస్ పరిశీలన, ఫొటో ఎగ్జిబిషన్ వీక్షించారు. పాలమూరు ప్రాజెక్టుల పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యంపై వీడియో ప్రదర్శించారు.

### సోమశిలలోనే సీఎం బస

ఆ తర్వాత హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సాయంత్రం 6 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిలకు చేరుకున్నారు. అక్కడి మృగవాణి రిసార్ట్ రివర్ ఫ్రంట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్‌లోని సోమశిలలోనే సీఎం బస చేయనున్నారు.

### రేపటి పర్యటన వివరాలు

రేపు కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు పంప్ హౌస్‌కు సీఎం చేరుకుంటారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3 హెడ్ రెగ్యులేటర్ ప్యాకేజీ-2 నార్లాపూర్ రిజర్వాయర్ ప్యాకేజీ-1 డెలివరీ సిస్టర్న్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లిఫ్ట్-1 పంప్ హౌస్?లను పరిశీలిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం రిజర్వాయర్ పరిశీలన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కొత్తూరు హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం పీఆర్ఎల్?ఐలోని కరివెన రిజర్వాయర్ ప్యాకేజీ-14, 15 పనులను పరిశీలిస్తారు. జడ్చర్ల మండలం ఉద్దండాపూర్ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడ ప్యాకేజీ 17, 18 పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

## వ్యవసాయ శాఖ ఆస్తుల రక్షణకు ఐఏఎస్‌లతో కమిటీ

-మొదటిపేజీ తరువాయి

చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ప్లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

## నేటి నుంచి భూముల ధరల పెంపు



**హైదరాబాద్** మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు.

గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రర్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. తాను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన ఫైల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

## సంపాదకీయం

# నై.. నై.. రుతుపవనాలు


దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. నైరుతి రుతుపవన కాలం.జూన్ 1వ తేదీ వచ్చింది అంటే చాలు, కేరళ తీరాన్ని వర్షాలు పలకరిస్తాయి. తద్వారా దేశవ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకుంటాయని అందరూ ఆశిస్తారు. అయితే 2026 సీజన్‌లో నైరుతి రుతుపవనాల రాక కోసం కొంత జాప్యం చోటు చేసుకుంది. ముందుగా అంచనా వేసినట్టుగా జూన్ 1న ఇవి కేరళను తాకలేకపోయాయి. వాతావరణ పరిస్థితుల అనుకూలించకపోవడంతో ఇవి ప్రస్తుతం ఉన్నచోటే స్తబ్ధుగా నిలిచిపోయాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని తాకాల్సిన రుతుపవనాలు, ఈ సారి ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం ఇవి మార్గమధ్యలో నిలిచిపోయాయని భారత్ వాతావరణ శాఖ, ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ ధ్రువీకరించాయి. రుతుపవనాల ద్రోణి కదలికలు మందగించడమే దీనికి ప్రధాన కారణం. పూర్తిగా వ్యవసాయిక దేశం అయిన భారత్ లో వర్షాలే ఆధారం. ఎంతలా అంటే దేశ జీడీపీని ప్రభావితం చేసేటంతలా. గ్రామీణ ప్రాంతాలు దేశంలో నూటికి డెబ్బై శాతం ఉన్నాయి. దాంతో దేశ జాతీయ స్థూల ఆదాయం వృద్ధి చెందాలీ అంటే గ్రామీణ భారతం పచ్చగా ఉండాలి. అది ఎపుడు సాధ్యపడుతుంది అంటే భారీగా సమాయనుకూలంగా వానలు పడి పంటలు పండినపుడు. దేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. కానీ దేశంలో అగ్రికల్చర్ ఇయర్ మాత్రం జూన్ లో స్టార్ట్ అవుతుంది. దానికి కారణం నైరుతు రుతు పవనాల రాక. ఈ రుతు పవనాలు ఎంత తొందరగా వస్తే అంత సంబరంగా ఏరువాక స్టార్ట్ అవుతుంది. దాంతో రైతాంగం సైతం సంబరాలు చేసుకుంటుంది. కానీ ఈసారి పరిస్థితి చూస్తే నైరుతి నై నై అంటోంది: సకాలంలో నైరుతి రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించడం అంటే మే నెలాఖరు అన్న మాట. ఈ మేరకు భారత వాతావరణ విభాగం ఐఎండీ అయితే మొదట చెప్పింది మే 26న నైరుతి దేశంలో ఎంట్రీ ఇస్తుందని. కానీ ఆ డేట్ తప్పింది. ఆ తరువాత మే 30, 31 తేదీలు అన్నా కూడా అదీ జరగలేదు. జూన్ 1 లేదా 3 అని చెప్పినా ఇపుడు ఆ డేటూ మారింది. లేటెస్ట్ డేట్ ఏంటి అంటే జూన్ 8 తరువాత అని అంటున్నారు. అయితే అది కూడా అంత కన్ ఫర్మ్ అవునా కాదా అన్నది ఒక పెద్ద డౌట్. మరో వైపు చూస్తే ఈసారి నైరుతి ఆగమనం లేట్ అయినా వానలు కూడా చాలా తక్కువ పడతాయని దానికి కారణం నైరుతి బలహీనంగా ఉందని. ఈ వార్తలు అయితే రైతాంగాన్ని కాదు దేశ ఆర్థిక నిపుణులను కూడా షాక్ కి గురి చేస్తున్నాయి. ఈసారి వానలు తక్కువ పడితే ఆ ప్రతికూల పరిస్థితి ఎలా ఉంటుంది అనే అంతా ఆలోచిస్తున్నారు. ఈసారి తేలిక పాటి వానలే పడతాయంటే వ్యవసాయం సంగతి ఏమిటి అన్నది కూడా మరో చింతగా మారుతోంది. భారత్ లో నైరుతి ఎంట్రీకి గేట్ వే కేరళం రాష్ట్రం. అక్కడ నుంచే మెల్లగా దేశంలోకి ప్రవేశించి మొత్తం దేశమంతా కొద్ది కాలంలోనే సర్దుకుని భారీ వానలు కురుస్తాయి. అలా వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయి సెప్టెంబర్ నెలాఖరు వరకూ కొనసాగుతుంది. అయితే ప్రస్తుతం కేరళంలో కొన్ని ప్రంతాలలో వర్షాలు పడుతున్నాయి కానీ నైరుతి ఆరంభ సూచిన అది కాదని ఐఎండీ చెబుతోంది. నైరుతి రాకను గుర్తించాలంటే కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. కేరళంలోని ఈ సీజన్ లో ఏకంగా అరవై శాతం పైగా వానలు పడితే నైరుతి ఎంటర్ అయినట్లుగా భావిస్తారు. అలాగే అరేబియా సముద్రం నుంచి పశ్చిమ దిశగా వీచే గాలులు ఆ నిర్దిష్ట వేగాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఆ మీదట ఆయా ప్రాంతమంతా తగినన్ని మేఘాలు విస్తరించి ఉండాలి. ఇవన్నీ నైరుతి రుతు పవనాల ఆగమాన్ని సూచిస్తాయి. ప్రస్తుతం అయితే కేరళం రాష్ట్రంలో కొన్ని చోట్ల వానలు పడుతున్నాయి. మేఘాలు విస్తరించి కూడా ఉన్నాయి. కానీ అసలైన ప్రమాణం అయిన అరేబియా సముద్రం నుంచి గాలులు వీయడం లేదని ఐఎండీ సైంటిస్టూ చెబుతున్నారు . ఈ మూడు ఒకేసారి కలసి ఉంటేనే నైరుతి పవనాల సీజన్ స్టార్ట్ అయినట్లు. అపుడు వర్షాకాలం వచ్చినట్లుగా చెబుతారు. ఇక ఈసారి పూర్తి స్థాయి వానలు కురిసే అవకాశాలు కూడా తక్కువ అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దానికి ఎల్ నినో ప్రభావం కారణం అని స్పష్టం చేస్తున్నారు. దాని వల్ల గత ఏడాది కంటే ఈసారి తక్కువ వానలు పడతాయని వాటితోనే సర్దుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. నైరుతి రుతు పవనాలు ఆలస్యమైనా లేదా ఎంట్రీ ఇచ్చినా బలహీనం కావడం వెనక ఎల్ నినో ప్రభావం గట్టిగా ఉంటుందని అంటున్నారు. ఈ విధంగా వర్షాభావ పరిస్థితులు కనుక ఉంటే ఇది దేశ ఆర్థిక వ్యవస్థ మీద కూడా పెను ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ఈ జాప్యాన్ని ప్రధాన కారణం ఏంటంటే... అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో ఏర్పడిన పరిస్థితులే. ఈ రెండు కూడా రుతుపవనాల పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయి. పశ్చిమ దిశ నుంచి వీచే గాలులు రుతుపవనాలను కేరళ తీరం వైపు నెట్టడంలో సహాయపడాలి కానీ ప్రస్తుతం గాలి దిశ, వేగం ఇందుకు అనుకూలంగా లేవు. అయితే ఈ ఆలస్యానికి రాబోయే ఎల్‌నినో ప్రభావానికి ఎలాంటి సంబంధం లేదని స్కైమెట్ వాతావరణ, వాతావరణ మార్పుల విభాగంలో వైఎస్ ప్రెసిడెంట్ మహేష్ స్పష్టం చేశారు. రుతుపవనాలు కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థలపైనే ఆధారపడి కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయని ఆయన వివరించారు. కేరళలోని రుతుపవనాలు ప్రవేశించాయని చెప్పడానికి కొన్ని కచ్చితమైన నియమాలు ఉన్నాయి. అవి పూర్తి అయితేనే అధికారికంగా రుతుపవనాల రాకను ప్రకటిస్తారు. కేరళ, కర్ణాటక, లక్ష్యద్వీప్‌లోని సుమారు 60 శాతం వాతావరణ కేంద్రాల్లో వరుసగా రెండు రోజులపాటు కనీసం 2.5 మి.మి. వర్షపాతం నమోదు కావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పరిమితి ఇంకా నెరవేరలేదు. అందుకే అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతానికి రుతుపవనాలు ఆగిపోయినప్పటికీ , ఆశాజనకమైన వార్త కూడా ఉంది. స్కైమెట్ అంచనాల ప్రకారం రాబోయే గురువారం లేదా శుక్రవారం నాటికి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉంది. వచ్చే 3-4 రోజుల్లో అరేబియా సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, బంగళాఖాతంలోని మెజారిటీ ప్రాంతాలు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు ఇవి విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న ఐఎండీ త్వరలోనే రుతుపవనాల రాకపై సవరించిన తేదీని ప్రకటించే అవకాశం ఉంది. భారత్‌లో రుతుపవనాలకు కేరళ ప్రవేశ ద్వార లాంటిది. ఇక్కడికి రుతుపవనాలు చేరిన తర్వాతే దేశవ్యాప్తంగా వర్షాలు విస్తరిస్తాయి. వర్షాలపైనే దేశంలోని సుమారు 70 శాతం సాగు భూమి ఆధారపడి ఉంది. రుతుపవనాలు ఆలస్యమైతే విత్తనాలు వేయడం ఆలస్యమవుతుంది. అది ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతుంది. అయితే కొన్ని రోజుల జాప్యం సర్వసాధారణమేనని, రుతుపవనాలు పుంజుకుంటే ఆ తర్వాత వర్షపాతం సాధారణంగానే ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# ముంచుకొచ్చే ఎల్ నినో ముప్పు




దాదాపు ప్రతి ఖండాన్ని ప్రభావితం చేసే వాతావరణ ఘటన తరుముకొస్తున్నది. సముద్రాలు వేడెక్కటం వల్ల వాతావరణంలో బలీయమైన మార్పులు కలిగించే ఎల్ నినో ప్రభావంతో ప్రకోపం ఎంతో దూరంలో లేదనే హెచ్చరికలు అంతకంతకూ మిన్నంటుతున్నాయి. ఎల్ నినో ప్రారంభం కావటం 80 శాతం ఖాయమని, అది అంతిమంగా తీవ్రస్థాయికి చేరుకోవటం 90 శాతం ఖాయమని ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని ప్రపంచ వాతావరణ విభాగం (డబ్ల్యూఎంవో) స్పష్టం చేసింది. భౌగోళిక ఉష్ణోగ్రతలు ఈ సరికే కాకలు పుట్టిస్తున్నాయి. ప్రపంచ వ్యవసాయం తీవ్రమైన వత్తిడికి గురవుతున్నది. ఈ నేపథ్యంలో ఎల్ నినో వేగంగా దూసుకువస్తుండటం ఆందోళన కలిగించే విషయమే. ఈసారి ఎల్ నినో ప్రభావం ఆస్ట్రేలియా, ఇండోనేషియా, సెంట్రల్ అమెరికాతో పాటు ఈసారి వర్షపాతం సగటుకు దిగువన ఉంటుందని భావిస్తున్న దక్షిణాసియాలో ఎక్కువగా ఉంటుందని డబ్ల్యూఎంవో హెచ్చరిస్తున్నది. అదే పరిధిలోకి వచ్చే తెలంగాణ ఎల్ నినో దుష్ప్రభావాలకు దూరంగా ఉండలేదనేది వాస్తవం. వర్షాలు తగ్గిపోయి ఎండలు పెరగటం అనేది అంతిమంగా ప్రభావం చూపేదీ సాగు మీదనే. పైగా రాబోయే ఉత్పాతానికి సంసిద్ధం కావటానికి సమయం చాలా తక్కువగా ఉన్నదని శాస్త్రవే త్తలు అంటున్నారు. మరి తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నదా అనేది ఇప్పుడు మనముందున్న ప్రశ్న.తెలంగాణ ప్రభుత్వ అప్పులు తెలంగాణ పీఠభూమిపై ఉన్న సంగతి తెలిసిందే. ఇక్కడి వ్యవసాయంలో అధికశాతం వర్షాధారంగానే సాగుతుంది. వానలు ముఖం చాటేస్తే సాగు సడుగులు విరిగిపోతాయి. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు ఆదుకునేది ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లోనే. ఆ సోయి కరువైన కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతూ నీటి భరోసాకు నీళ్లు వదిలింది. ప్రాజెక్టులను పడావు పెడుతూ జలాశయాలను ఎండబెడుతున్నది. ఇటీవల ఎల్ నినో భయంతో కాళేశ్వరం మరమ్మతులంటూ కొంత హడావుడి చేసినా పనులు ముందుకు సాగటం లేదు. మరోవైపు ఎల్ నినో వంటి ప్రకృతి విపత్తుల ప్రభావాన్ని తగ్గించటంలో చెట్ల పెంపకం చాలా కీలకం. కేసీఆర్ హయాంలో చేపట్టిన తెలంగాణకు హరితహారం అద్భుత ఫలితాలను సాధించింది. 2015-21 మధ్యకాలంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్ల నుంచి 21,214 చదరపు కిలోమీటర్లకు అంటే దాదాపు 8 శాతం మేర పెరిగింది. పల్లెలు, పట్టణాల్లోని అటవీయేతర ప్రదేశాల్లో వృక్షాల పెరుగుదల 14.5 శాతానికి పెరిగింది. 2019-21 అంచనాల్లో హరితావరణం విస్తరణలో దేశ సగటును మించిపోయి ప్రశంసలు అందుకున్నది తెలంగాణ. హరితహారం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవంగా పేరు మార్చి తూతూమంత్రంగా నడుపుతుండటం మనం చూస్తున్నాం. ఈ రెండు ప్రధాన అంశాలు ఎల్ నినో సంసిద్ధతలో సర్కార్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. ఇప్పుడు ఎల్ నినో ఉత్పాతం తలుపు తడుతున్న వేళ రేవంత్‌రెడ్డి హడావిగా సమీక్ష జరిపి, అధికారులకు మొక్కుబడిగా ఆదేశాలిచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతులకు కష్టాలు ఇప్పట్లో తప్పేలా కనిపించటం లేదు. ఓ వైపు సాగుకు సర్కార్ పెట్టుబడి సాయం ఎగ్గొట్టటమే కాకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తగిన స్థాయిలో అందుబాటులో ఉంచటం లేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్ల విషయమై నరకం చూపిస్తున్నది. తాజాగా యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేస్తున్నది. ఇదంతా చూస్తుంటే వానకాలం సాగుబడి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే దడ పుడుతున్నది. సర్కార్ సహాయ నిరాకరణకు వర్షాల లేమి తోడైతే రైతు పరిస్థితి అధోగతే. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రాజెక్టుల స్థితిగతులపై దృష్టి సారించాలి. అలాగే తక్షణ ప్రాతిపదికపై సాగుబడికి అవసరమైన పెట్టుబడి, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి కొనుగోళ్ల వ్యవస్థను సమూలంగా చక్కదిద్దాలి. అప్పుడే తెలంగాణ రైతన్న ఎల్ నినో దుష్ప్రభావాల నుంచి కొంచెమైనా ఉపశమనం పొందగలుగుతాడు.

# అధికార పార్టీల అక్రమ సమీకరణాలు



కొన్నాళ్ల క్రితం ఖమ్మంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేకుండా చేసిన బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చండి.. ఏమన్నా అయితే నేంజూసుకుంటా అని ఎన్టీఆర్ అభిమానులకు చంద్రబాబు అనుచరగణానికి రెచ్చగొట్టారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ చిద్విలాసంగా నవ్వుతూ తనవైపు రమ్మని బహిరంగానే రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. వెనువెంటనే ప్రత్యేకమైన సందర్భమేదీ లేకుండా హైదరాబాదులో చంద్రబాబు ఇంటికి వెళ్లి సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదేపనిగా పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. అమిత్ షా, పవన్ కళ్యాణ్ భేటీకి సంబంధించిన వ్యవహారంలో ప్రముఖ విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన ఒక వ్యాఖ్య ఆధారంగా ఆంధ్రప్రదేశ్ కూటమి మద్దతుదారులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున దాడికి ఎగబడ్డారు. అమిత్‌షాతో, పవన్ కల్యాణ్ భేటీకి సంబంధించిన వ్యవహారంలో నాగేశ్వర్ చేసిన తన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నప్పటికీ జనసేన కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడ్డారు. ఆంధ్రాలో ఒకటి రెండు చోట్ల పోలీస్ కేసులు నాగేశ్వర్ తెలంగాణ పోలీసులను ఆశ్రయించడం వరకు వ్యవహారం తీవ్రస్థాయికి చేరింది. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో జరిగిన టీడీపీ మహానాడులో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ మాట్లాడుతూ తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ఆంధ్ర పదం ఉన్నది తప్ప, తెలంగాణ పదం అసలు డిక్షనరీలోనే లేదని, దాన్ని స్వార్థపరులు సృష్టించారని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. అదే రోజు హైదరాబాద్‌లో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహావిష్కరణకు పోకుండా అమీర్‌పేట్ మైత్రివనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటిలాగే తెలుగుదేశం రాగం ఎత్తుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో ఒక సభ ఏర్పాటు చేశారు. ఈ వరుస ఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్నాయంటే నమ్మలేం. తెలంగాణపై మళ్లీ ఏవో కుట్రల మేఘాలు కమ్ముకుంటున్నాయి. కేసీఆర్ ధాటికి తెలంగాణ రాజకీయాలకు క్రమక్రమంగా దూరమైన చంద్రబాబుకు పదేండ్ల తర్వాత మళ్లీ రావడానికి ప్రయత్నిస్తున్నారు. 2014 ఎన్నికల్లో గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఏడాది తిరగకముందే ఓటుకు నోటు ఉదంతంలో దొరికిపోయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖం చాటేశారు. అనంతరం ఏడాదిన్నరకి జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో లోకేశ్ రంగంలోకి దిగి ప్రచారం చేసినా తెలుగుదేశం పార్టీ ఒక్క సీటుకే పరిమితమైంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని పునఃప్రవేశానికి ప్రయత్నించినా రెండు సీట్లకే పరిమితమైంది. 2023 ఎన్నికల్లో అసలు పోటీనే చేయలేదు. తెలుగుదేశం పార్టీ కదలికలు, కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కే పరిమితమైపోయాయి. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుదేశం పార్టీ ఆశలు మళ్లీ చిగురించడం ప్రారంభమైంది. అందు కారణం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధినేత అయినప్పటికీ ఏనాడు చంద్రబాబుతో సొంత రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల పక్షాన బరిగీసి నిలువలేదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేక సిద్ధాంతంతో. కాంగ్రెస్ పార్టీ సైతం సమైక్య రాష్ట్రంలో 35 ఏండ్ల పాటు తెలుగుదేశం పార్టీని ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో, కార్యక్రమాల్లో తెలుగుదేశం జెండాలు ఎగురుతున్నాయి. గత లోక్ సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్న బీజేపీ ప్రచార సమయంలో చంద్రబాబు సహా తెలుగుదేశం అగ్రనేతలను అక్కడికే పరిమితం చేశారు. తెలంగాణలో అడుగుపెట్టనీయలేదు. రేవంత్‌రెడ్డి అటు మోదీని ఇటు చంద్రబాబును భుజాన ఎక్కించుకుని ఊరేగుతున్నా నియంత్రించలేని దీనస్థితికి కాంగ్రెస్ చేరుకున్నది. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీకి చిక్కని యోధుడు కేసీఆర్. తెలంగాణ ప్రయోజనాల విషయానికొస్తే ఎవరికీ తలవంచని నైజం కేసీఆర్ సొంతం. ఉద్యమంలో ఉన్నా, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలంగాణపై ఈగ వాలినా ఆయన సహించరు అనేది జగమెరిగిన సత్యం. కేసీఆర్ అధికారంలో ఉన్నంతకాలం తెలంగాణ వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఎవరికీ ఉండేది కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. కేసీఆర్ అధికారంలో లేరు. రేవంత్‌రెడ్డిని తెలుగుదేశం, బీజేపీ అవకాశం అనుకుంటున్నాయి. ఆ రెండు పార్టీల మూలాలు తనలో ఉన్నాయని రేవంత్‌రెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. ఇదే అదనుగా తెలంగాణ అస్తిత్వ ఆత్మగౌరవాలను భగ్నం చేయడానికి, బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ ఒక్క తాటి మీదికి వచ్చాయిని వరుస పరిణామాలను బట్టి స్పష్టమవుతున్నది. కుడి, ఎడమల మిత్రపక్షాల భుజాలపై చేతులు వేస్తే తప్ప రాజకీయంగా ఒక్క అడుగూ ముందుకువేయలేని చంద్రబాబు నెరపే రాజకీయ స్నేహాలకు ఒక శాశ్వతత్వం ఉండదు. అవసరాన్ని బట్టి ఎవరితోనైనా జత కట్టడం, వదిలి పెట్టడం ఆయన ఎత్తుగడల నైజం. స్థానిక బీజేపీ, కాంగ్రెస్ నేతలు పావులు మాత్రమే. జరుగుతున్న పరిణామాలు వెల్లడిస్తున్న సంకేతం అదే. పుష్కర తెలంగాణ దీపం కొడిగట్టే ప్రమాదమున్నది. ప్రజలారా తస్మాత్ జాగ్రత్త!

# విజయ్ వర్సెస్ అన్నామలై...

**చెన్నై :** తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మొన్నటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితా?లే ఇందుకు కారణమని చెప్పాలి. ఈ ఎన్నికల్లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రిగ కజగం (టీవీకే) రెండు పెద్ద పార్టీలను చిత్తు చేసి అధికార పార్టీగా అవతరించిన తీరు ఈ ఆసక్తిని మరింతగా పెంచింది. ఈ ఆసక్తి ఎక్కడిదాకా వెళ్లిందంటే? తమిళనాడు అసెంబ్లీకి 2031లో జరిగే ఎన్నికల సమీకరణాల వరకూ వెళ్లిపోయింది. 2031లో జరిగే తమిళ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ విజయ్ వర్సెస్ అన్నామలై అంటూ ఆసక్తికర విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఈ విశ్లేషణలు ఎంతమేర కార్యరూపం దాలుస్తాయన్న దానిపైనా ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. తమిళనాడు నూతన సీఎం విజయ్ ఎన్నికలకు రెండేళ్ల ముందుగానే రాజకీయ పార్టీని ప్రకటించి? రెండేళ్ల పాటు ప్రజల్లో తిరిగారు. అప్పటికే తనకున్న స్టార్ డమ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను చక్కగా వినియోగించుకున్న విజయ్? ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ విజయానికి దివంగత నేతలు కరుణానిధి, జయలలితల మరణాలతో ఏర్పడిన రాజకీయ శూన్యతను సద్వినియోగం చేసుకోవడంలో విజయ్ సఫలమయ్యారు. 2031 నాటికి విజయ్ పార్టీ ఓ ప్రధాన పోటీదారుగా అయితే ఉంటుందని పక్కాగా చెప్పవచ్చు.ఇక బీజేపీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైపోయిన అన్నామలై విషయానికి వస్తే.. అసలు ఆయన రాజకీయ ప్రయాణం ఎలా అన్న దానిపై ఇప్పటిదాకా స్పష్టతే లేదని చెప్పాలి. ఓ ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న అన్నామలై? తన సివిల్ సర్వెంట్ పదవికి రాజీనామా చేసి మరీ?రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చీరాగానే బీజేపీ బాటలో నడిచిన ఆయన? బీజేపీ తమిళనాడు అధ్యక్షుడి హోదాలో పలు కీలక కార్యక్రమాలకు దిగారు. బహిరంగంగా తనను తాను కొరడాతో కొట్టుకుని నిరసన వ్యక్తం చేసిన అన్నామలై దేశవ్యాప్తంగా అయితే గుర్తింపును దక్కించుకున్నారు. అయితే ఆయన భవిష్యత్తు రాజకీయ చిత్రం ఏమిటన్నది ఇప్పటికీ తెలియదనే చెప్పాలి.అన్నామలై బీజేపీని వీడే దిశగా సాగుతూ ఉంటే? ఆయనను పార్టీలోనే నిలుపుకునే దిశగా కమలం పార్టీ యత్నిస్తోంది. అయినా బీజేపీని వీడినా అన్నామలై? విజయ్ స్థాయిలో ప్రజాదరణను చూరగొంటారన్న గ్యారెంటీ అయితే లేదు. ఎందుకంటే? ఇప్పటికే ఓ రాజకీయ పార్టీలో పనిచేసిన ఆయన ఆ పార్టీని వీడి బయటకు వచ్చేందుకు యత్నిస్తూ? రాజకీలపై తనకు ఇంకా స్పష్టత రాలేదన్న విషయాన్ని తనకు తానుగానే బయటపెట్టుకున్నారు. విజయ్ కి కోట్లాది మంది ఫ్యాన్స్ ఓట్లు వేసి, వెయించి ఆయనకు గెలుపును అందిస్తే? ఆ స్థాయిలో అన్నామలైకి ఓట్లు వేసి, వేయించే వారు ఎవరన్నది ప్రశ్నార్థకం.

# నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్..

**భూవివాదాల్లోకి తన పేరును లాగొద్దు..మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్ నాయక్ ఘాటు హెచ్చరిక**
**నిజాలు త్వరలో ప్రజాక్షేత్రంలో పెడతా.. పరువు నష్టం దావా తప్పదు**




**సింగరేణి జూన్04 (సూర్యరేఖ)** తనకు ఎలాంటి సంబంధం లేని భూవివాదాల్లోకి ఉద్దేశపూర్వకంగా తన పేరును లాగుతూ అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు,వెకిలి రాతలతో ప్రజల్లో తన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ,అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.త్వరలోనే అన్ని ఆధారాలతో ప్రజాక్షేత్రంలో నిజాలను బయటపెడతానని ప్రకటించారు. సంబంధంలేని భూముల వ్యవహారాల్లోకి ఎందుకు నా పేరు ను లాగుతున్నారు.?కొంతకాలంగా కొందరు కావాలనే తనకు ఎలాంటి సంబంధం లేని భూముల వ్యవహారాలను తనపై మోపే ప్రయత్నం చేస్తున్నారని శంకర్ నాయక్ ఆరోపించారు.గిరిజన బిడ్డ ఉన్నతమైన స్థాయిలో ఎదుగుతే ఓరువలేక దురుబుద్ధితో పనిగట్టుకుని "ఆ భూములకు నాతో సంబంధం ఉందని ఆరోపిస్తున్న వారు ముందుగా ఆధారాలు చూపాలి"నా పేరు మీద లేదు అంటూ సవాల్ విసిరారు.కుటుంబ సభ్యులకు సంబంధించిన అంశాలను వక్రీకరించి తనపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలను తిప్పికొట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.భూమికి అనీ పత్రాలు ఉన్నాయి..కాబట్టి ఫామ్ ఆయిల్ తోట,గిరి వికాస్ పథకం,బోరు,కరెంట్ ట్రాన్స్ఫారం మోటారు అనుమతులు ఇచ్చారు.?ఫామ్ ఆయిల్ తోటకు సంబంధించిన భూముల విషయంలో అన్ని రెవెన్యూ రికార్డులు,హక్కు పత్రాలు పరిశీలించిన అనంతరమే సంబంధిత శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారని శంకర్ నాయక్ తెలిపారు.చట్టబద్ధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కూడా వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "కాగితాలు లేని భూములకు అధికారులు అనుమతులు ఎలా ఇస్తారు?"అంటూ ప్రశ్నించారు.తనపై తప్పుడు కథనాలు ప్రచురిస్తూ లబ్ధి పొందాలని చూస్తున్న కొందరి వ్యవహారం చూస్తుంటే "లైఫ్ బాయ్ సోప్" ప్రకటన గుర్తుకు వస్తోందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.అసత్య ఆరోపణలతో మసిపూసి మారేడు కాయ చేయాలని చూస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.వెకిలి రాతలు..జర్నలిజం విలువలకు విరుద్ధం.. కొంతమంది వాస్తవాలను పక్కనపెట్టి కల్పిత కథనాలు ఇష్టారాజ్యంగా ప్రచురిస్తున్నారని శంకర్ నాయక్ మండిపడ్డారు.సంబంధిత వ్యక్తి వివరణ తీసుకోకుండా ఆరోపణలు ప్రచురించడం జర్నలిజం ప్రాథమిక నైతిక విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. "తాము రాసిందే వేదం..చెప్పిందే నిజం"అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు నవ్వుకుంటారని, ఇలాంటి రాతలతో మీడియా విశ్వసనీయతే దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. త్వరలో బయటపడనున్న అసలు నిజాలు.. తనపై జరుగుతున్న ప్రచారం వెనుక ఉన్న అసలు కారణాలు,భూవ్యవహారాలకు సంబంధించిన పూర్తి వివరాలు గతంలో మీడియా సమావేశంలో వెల్లడించాను,మళ్లీ ప్రజల ముందుంచుతానని శంకర్ నాయక్ స్పష్టం చేశారు.అబద్ధాలను అక్షరాల రూపంలో ప్రచారం చేస్తున్న వారికి వాస్తవాలు తెలియజేస్తానని పేర్కొన్నారు. పరువు నష్టం దావా వేశాం.. వ్యక్తిగత భూసమస్యలను వార్తల రూపంలో ప్రచురిస్తూ వ్యక్తిగత విలువలను దెబ్బతీయాలని చూస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. సంబంధం లేని భూవివాదాల్లోకి తనను లాగి ప్రజల్లో చిన్నచూపు చూపించాలని చూస్తున్న వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేశనని స్పష్టం చేశారు.లీగల్ గా ఎదురుకోలేక ఇలాంటి చిలిపి చేష్టలు నా మంచితనం అలుసుగా తీసుకుంటే దాని పర్యాయవసాలు చాలా తీవ్రంగా ఉంటది అనీ గుర్తు చేస్తున్నాను.

# గుట్టకింద గుంపుగ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం..

**రూ.3 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన..**



**కారేపల్లి,జూన్04(సూర్యరేఖ)** సింగరేణి మండలంలోని గుట్టకింద గుంపుగ్రామంలో అభివృద్ధి పనులకు కొత్త ఊపునిస్తూ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.మొదటగా గుట్టకింద గుంపుగ్రామంలో 15వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునిక గిడ్డంగి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ గిడ్డంగి నిర్మాణంతో రైతులు తమ పంట దిగుబడులను భద్రపరచుకునేందుకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.అనంతరం గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం నిర్వహించారు.అలాగే పోలంపల్లి నుంచి కోటిలింగాల వరకు రూ.2.70 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుట్టకింద గుంపు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు.రైతులు,మహిళలు, యువత,కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సూడా చైర్మన్ దుర్గా ప్రసాద్,రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,పర్సా పట్టాభి రామారావు,స్థానిక సర్పంచ్ ఉండం రాఘవులు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,ఏపీఎం వెంకటేశ్వర్లు,ఏఈలు వెంకన్న,నరేందర్,సిఐ నునావత్ సాగర్,ఎస్సై బైరు గోపి,సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యరంజిత్ కుమార్,సర్పంచులు మేదరి వీరప్రతాప్, హీరాలాల్,కిరణ్, హనుమంతరావు, మత్రునాయక్, వడ్డే సులోచన,రాందాస్ నాయక్,భూక్యా పద్మ,కాంగ్రెస్ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వాంకుడోత్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన-ప్రణాళిక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం..

**జన్నారం,జూన్04(సూర్యరేఖ)** ప్రజాపాలన-ప్రణాళిక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ రావు జన్నారం,దండపెల్లి మండలాలకు చెందిన పత్రిక విలేకరులకు వనపరిశీలన, పక్షులు,అటవీ జంతువులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పత్రిక విలేకరులను అటవీ సఫారీలో బైసన్ కుంట,అనిమల్ వాచ్ టవర్ తదితర ప్రాంతాలకు తీసుకువెళ్లి వివిధ రకాల పక్షులు,జంతువులు అవి నివాసముండే టటువంటి ప్రాంతాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అడవి జంతువుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం నీటి నిల్వాలపై అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లను వివరిస్తూ,పక్షులలో రకాలు,ఇతర ప్రాంతాల నుండి జన్నారం కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్నటువంటి బైసన్ కుంట ప్రాంతానికి పక్షులు వలస వచ్చే విధానాన్ని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో జన్నారం,దండాపెల్లి పత్రిక విలేకారులతోపాటు జన్నారం,ఇంధన్ పెల్లి అటవీ క్షేత్ర అధికారులు,ఎఫ్బిఓ,ఎఫ్ఎస్ఓలు,బెస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.





## అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం..




**బెల్లంపల్లి,జూన్04(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వన దర్శిని కార్యక్రమాన్ని నెన్నెల సెక్షన్ పరిధిలోని జోగాపూర్ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటవీ క్షేత్రాధికారి పి.దయాకర్ అటవీ వన్యప్రాణి సంరక్షణతో పాటు అటవీ ప్రాంతంలో శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి కుంటలు,నీటి సంరక్షణ కోసం నిర్మించిన కందకాలను సందర్శకులకు చూపించారు. పెద్ద వరదల వల్ల భూమి కోతకు గురికాకుండా ఉండాలంటే చెట్ల పెంపకం అత్యంత అవసరమని ఆయన తెలిపారు.అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్లు పేర్కొంటూ,ఎవరైనా ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ ప్రాంతంలో పారేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ సర్పంచ్ శ్రీవిద్య మాట్లాడుతూ...అటవీ అధికారులు సూచించిన విధంగా ప్రజలు నడుచుకోవాలని కోరారు. అటవీశాఖ అధికారులు చేస్తున్న సేవలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో నెన్నెల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి. ప్రవీణ్ నాయక్,ఎఫ్ఎస్వోలు శ్రీనివాస్,బాలకృష్ణ, రాందాస్,ఎఫ్బీవోలు మహేష్,శంకర్,రాజు,ఉప సర్పంచ్ వాణి,వార్డు సభ్యులు స్వామి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో నూతన వధువులను ఆశీర్వదించిన

**వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు**
**బానోత్ మనీషాలక్ష్మి(మదన్ లాల్)**



**కారేపల్లి,జూన్04(సూర్యరేఖ)**మాణిక్యం గ్రామం పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్యారంగారావు కుమారుడు భూక్యా ఈశ్వర్-సాయి ధనుశ్రీ వివాహం రిసెప్షన్ కు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషాలక్ష్మి(మదన్ లాల్) హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ క్రమంలో మాజీ జడ్పీటీసీలు వాంకోడోత్ జగన్ నాయక్,ఉన్నాం వీరేందర్,తుళ్లూరి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీను,డొకేన రవీందర్, శంకర్,మాణిక్యం,మాజీ సర్పంచ్ ధారా వత్ కిషన్, శాంతి,రాజు,కడియాల రాజు,ధారావత్ వికాస్ జడల కళ్యాణ్, తెల్ల గొల్ల రామారావు,పూర్ణ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో ఉచిత మెగా వైద్యశిబిరం..

**మెగా శిబిరాన్ని ప్రారంభించిన మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి..**







**నిజాంపేట,జూన్04(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ భైరవరెడ్డి,గ్రామ సర్పంచ్ పాలకవర్గ ఆధ్వర్యంలో ఆర్విఎం హాస్పటల్ సహకారంతో ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి, రామాయంపేటసిఐ సైదా,ఎస్ఐ రాజేష్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి మాట్లాడుతూ...ఉరుకుల పరుగుల జీవితాలలో ప్రతి మనిషి ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం,రన్నింగ్ ముఖ్యమన్నారు.40సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకున్నట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని,గ్రామాలలో పెద్ద ఆసుపత్రి వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించడం ఇలాంటి ఆరోగ్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని,ఈఉచిత వైద్య శిబిరానికి కృషి చేసిన సీనియర్ జర్నలిస్ట్ భైరవరెడ్డి,గ్రామపంచాయతీ పాలకవర్గానికి అభినందించారు .గ్రామంలో బాణావతి,చేతబడి లాంటి మూఢనమ్మకాలను విడనాడాలని ముఖ్యంగా యువకులు ఆన్లైన్ గేమ్లకు పాల్పడుతున్నారని,ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని,వారి మంచి భవిష్యత్తుకు బాటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యంరెడ్డి,గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,డైరెక్టర్ బాజా రమేష్,కాకి రాజయ్య,బొమ్మెన శ్రీనివాస్, మధు,బిక్షపతి,కారోబార్ రమేష్,అబ్బారెడ్డి,సంగేపు నారాయణ,కార్యదర్శి శ్యామల,ఆర్ విఎం వైద్య బృందం,డాక్టర్ లు ప్రశాంత్,లయ, సంహిత, నికిత,సీతారాం సుఖేష్ ,శరన్దయాల్,జయంత్ నాయక్, మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్స్ సంతోష్ ,పవన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభల్లో పరిశుభ్రత,రోడ్డు భద్రతపై అవగాహన..





సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలని ప్రజలకు పిలుపు..

**బెల్లంపల్లి,జూన్04(సూర్యరేఖ)** ప్రజాపాలన--99రోజుల ప్రగతిప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు వార్డు సభల్లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డు నంబర్లు 01,07,10,17,19,22,25,32,34లో నిర్వహించిన సభలకు డీసీపీ భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతిరమేష్,కమిషనర్ తన్నీరు రమేష్,ఏసీపీ కిరణ్,వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యల వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు.డ్రగ్స్ బారిన పడుతున్న యువతను దృష్టిలో ఉంచుకుని వాటి నివారణకు అందరూ సహకరించాలని కోరారు.ఇంటింటా ఉత్పత్తి అయ్యే చెత్తను తడి,పొడి,పారిశుద్ధ్య,హానికారక చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపై,ఖాళీ స్థలాల్లో లేదా మురికి కాలువల్లో చెత్త వేయరాదని విజ్ఞప్తి చేశారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర హానికరమని, పూర్తిగా కుళ్లిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని వివరించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్రజలంతా సహకరించి పరిశుభ్రమైన, హరిత బెల్లంపల్లి నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# నిజాంపేటలో ఇంటిపై పిడుగుపాటు..





భారీ వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యం..

**నిజాంపేట,జూన్4(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన పంజా శ్రీనివాస్ 4వ అంతస్తు బిల్డింగ్ పై పిడుగు పడడం జరిగింది.ఈ పిడుగుపాటు వల్ల బంగ్లాపై ఉన్నటువంటి పీలేరు వాటర్ ట్యాంక్ పూర్తిగా దెబ్బతిన్నాయి.ఒకేసారి పెద్ద ధ్వనితో పిడుగు పడడంతో ఇంట్లో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఒకేసారి ఉలికిపడి భయభ్రాంతులకు గురయ్యారు.ఈ ప్రమాదంలో ఎవరికి హాని జరగలేద కానీ గ్రామంలో పిడుగు పడడం ఇది రెండవసారి కావడం విశేషం. గ్రామంలో పిడుగు పడటంపై గ్రామస్తులకు చర్చలలో మునిగిపోయారు.

**భారీవర్షానికి తడిసిన ముద్దైన వరిధాన్యం..**

నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట, వెంకటాపూర్(కె), నార్లపూర్,బచ్చురాజు పల్లి,నందిగామ,చల్మెడ,గ్రామాలలో పిడుగులతో కూడిన భారీ పలు గ్రామాలలో వరిధాన్యం పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.కొనుగోలు కేంద్రాలకు లారీలు సరిగా రాకపోవడం వల్లనే తూకం అయినటువంటి వడ్లు రైస్ మిల్లులకు తరలించకపోవడం వలనే రైతులకు ఇబ్బందులు కల్లాలలో నెల రోజుల నుండి వరి ధాన్యాన్ని ఎండబోసిన కాంటలు కావడం లేదని రైతు బోరున విలపించాడు.వర్షానికి ముందస్తు చర్య మరికొందరు రైతులు వడ్ల కుప్పలపై తాటిపత్రిలను వేసిన ఫలితం లేకుండా పోయింది ఈ భారీ వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.తడిసిన వడ్లను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి..





సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి

రాంపురంలో మన బడిబాట కార్యక్రమం,గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం..

**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి తల్లిదండ్రులు కృషి చేయాలని సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రాంపురం గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామంలోని ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.అలాగే విద్యార్థులు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవడం వారి విద్యాభివృద్ధికి దోహదపడుతుందని సూచించారు.అనంతరం ఎంపీపీఎస్ రాంపురం ప్రధానోపాధ్యాయులు హీరాలాల్ మాట్లాడుతూ...పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇస్తున్నామని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కట్టుబడి పనిచేస్తారని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలు,సూచనలను వెల్లడించారు.పాఠశాల పరిసరాలను మరింత పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని,విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు.తల్లిదండ్రుల సూచనలను స్వాగతించిన పాఠశాల విద్యా కమిటీ,వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తామని,పాఠశాలలో మెరుగైన బోధన అందేలా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం వెంకన్న,కనకం గణేష్,గ్రామస్తులు బందు పరశురాములు,దిడ్డి సందీప్,దిడ్డి ఉమేష్,కొమ్మ అశోక్,కోడి శ్రీకాంత్,చింతపల్లి లింగన్న,పాల్వాయి రాములు,సుదగాని శ్రీను,రాంపల్లి రంజిత్,దిడ్డి గణేష్, చింతపల్లి గంగరాజు ,గ్రామస్తులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులపాత్ర కీలకం..

కుల్సుమ్ పూర ఏ.సి.పి తిరుపతయ్యను సత్కరించిన కృష్ణ బృందం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్03(సూర్యరేఖ)** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ,పౌరుల సమష్టి బాధ్యత అత్యంత కీలకమని ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ అన్నారు.గురువారం కూరాకుల కృష్ణ బృందం కుల్సుమ్ పూర ఏ.సి.పి తిరుపతయ్య,ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో పోలిసుల పాత్ర కీలకం అన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, మహిళలు మరియు పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం,నేరాల నియంత్రణకు సీసీటీవీల ఏర్పాటు మరియు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం ద్వారా శాంతియుత వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమిడి వెంకట్ రెడ్డి,సూరజ్ సింగ్ ఠాకూర్,చంద్రన్న,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డీ.ఈ.ఓ యాదయ్య సత్కరించిన ట్రస్మా బృందం..




**నాంపల్లి,హైదరాబాద్,జూన్04(సూర్యరేఖ)** హైదరాబాద్ జిల్లా నూతన విద్యశాఖ అధికారిగా యాదయ్య భాద్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర అధ్యక్షులు మధుసూధన్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సయ్యద్,ప్ర. కార్యదర్శి రఘు,సుధాకర్,జియాగూడ విఘేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీరప్పగారి గాలయ్య,సభ్యులు అగస్టన్ తదితరుల బృందం హైదరాబాద్ నూతన డీ.ఈ.ఓ యాదయ్య మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు. ంహైదరాబాద్ జిల్లా పరిధిలో ప్రవేట్ పాఠశాలల నిర్వహణకు తమవంతు సహాయసహకారాలు అందించాలని కోరారు.

## ఈనెల 7న ఉప్పల్‌కు రానున్న సీఎం రేవంత్ రెడ్డి..

సీఎం చేతుల మీదుగా ఎంఎంసి కార్యాలయభవన నిర్మాణానికి భూమిపూజ..

మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాంత ప్రజలకు మరో శుభవార్త. ఉప్పల్ భగాయత్‌లోనే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం.ఎం.సి)నూతన భవనాన్ని నిర్మించనున్నారు. దీనికి ప్రధాన కారణం నిరంతరం ప్రజల బాగు కోరుతూ నిత్యం ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అవిరళ కృషి,వారి పట్టుదల ఫలితంగానే ఉప్పల్ భగాయత్‌లో ఏంఏంసి భవననిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎట్టకేలకు ఎంఎంసి భవన నిర్మాణానికి భూమి పూజ ముహూర్తం ఖరారైంది.ఈనెల7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరగనుంది.ఉప్పల్ భగాయత్‌లో 9ఎకరాల విస్తీర్ణంలో రూ.99కోట్ల నిధులతో ఆధునిక హంగులతో మూసీనది ఒడ్డున అతిసుందరంగా ఎంఎంసి కార్యాలయాన్ని నిర్మించనున్నారు.దీంతో మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు పాలన మరింత చేరువ కానుంది"ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసి భవనం రావడం మన అందరి విజయం.ఉప్పల్‌ను అభివృద్ధిలో నెంబర్-1గా నిలబెడతాం"అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

# పలు గ్రామాలలో ఘనవ్యర్థాల నివారణకై గ్రామసభలు..





**నిజాంపేట,జూన్04(సూర్యరేఖ)**మండల కేంద్రంతో పాటు నందిగామ, నార్లపూర్, వెంకటాపూర్(కె)గ్రామాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఘనవ్యర్థాల నివారణ నియమాలు 2026వర్షాకాలం ముందస్తు చేయబోయే పనులు జలసంరక్షణ,గ్రామసంరక్షణ,గూర్చి ప్రజలకు వివరించడం జరిగింది.అలాగే గ్రామంలో గ్రామస్తులకు నాలుగు రకాల చెత్తపై అవగాహన కల్పించి తడి చెత్త,పొడి చెత్త,హానికర చెత్త మరియు సానిటరీ చెత్తపై అవగాహన కల్పించామన్నారు.అలాగే వ్యవసాయశాఖ పరంగా వరి వరి కొయ్యలను కాల్చడం వల్ల భూస్వారం దెబ్బతింటుందని గ్రామస్తులకు వివరించారు.అలాగే ఈ వర్షాకాలం పంటలకు యూరియా మోతాదులో చల్లుకోవాలని సూచించారు.పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సీట్ బెల్ట్ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తాహాసిల్దార్ రమ్యశ్రీ,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి,ఆర్ఐ ప్రీతి, పంచాయతీరాజ్ శరత్ పవన్,ఇరిగేషన్ ఏఈ స్వప్న, సర్పంచులు ఆకుల స్వప్నరమేష్,ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,బత్తుల స్వప్న,చలమేటి నరేందర్, ఉపసర్పంచ్లు అంజిరెడ్డి,ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు ఆరిఫ్ ఉస్సేన్,స్రవంతి,ప్రేమ,సరితా దేవి ,అంగన్వాడి టీచర్లు,ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూక్యాతండాలో మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్..





బాధిత కుటుంబాలకు చెరో రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేత..
ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం భూక్యతండాలో ఇటీవల మృతి చెందిన మాలోత్ శారద,మాలోత్ నీల కుటుంబాలను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అలాగే బాధిత కుటుంబాలకు చెరో రూ. 5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కష్టకాలంలో తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.మృతుల కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ,వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన సహాయ సహకారాలు తెలిపారు.ఆమె వెంట ఉల్లేపల్లి సర్పంచ్ నవిలే కలమ్మ వెంకన్న,పెదబోయిన శ్రీనివాస్,భూక్యరామ్మూర్తి నాయక్,బొమ్మకంటి వెంకట్ గౌడ్,కూరకుల ఉపేంద్ర,రాసమల్ల దాసు,మోర రమేష్,పెదగొల్ల వీరన్న,గుగులోత్ సురేష్, బాణోత్ సందీప్,భూక్య రాము కుమార్,మాలోత్ భిక్షపతి, తౌర్య, సక్కు,భావ్ సింగ్,కిషన్,లక్పతి,గోపాల్, దాస్య,రవి,సుఖ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం.





హనుమాన్ నగర్ కాలనీలో రూ.38 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు..
సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యత పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,జూన్04(సూర్యరేఖ)** సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మాదాపూర్ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో రూ.38 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... హనుమాన్ నగర్ కాలనీలో బుగర్భ డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్తంగా ఉండడంతో తక్షణమే చేపడుతున్న యూజీడీ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు.కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని,యూజీడీ నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని,ప్రజలకు,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని అధికారులకు సూచన చేశారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి అయిన తర్వాత రోడ్డు పనులు ప్రారంభించాలని, ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేల చూడలని,అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది.ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అరికపూడిగాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నరేందర్,సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ దుర్గప్రసాద్,ఏఈ సరితా,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలి..



**శేరిలింగంపల్లి,జూన్04(సూర్యరేఖ)** జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు సంభందించి ఆదేశాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా నెత్రుత్వంలోని బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,డీఈఓ వెంకటేశ్వతీర్లను కోరింది.ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని వివిధ ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయాని, జర్నలిస్టుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఉచితంగా విధ్యను అందించేలా ఉత్తర్వులు ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాండు యాదవ్,కోశాధికారి శశిపాల్ రెడ్డి,కార్యదర్శి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్,ఇలియాజ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్ట్ నేతలు బాలు,భాస్కర్,శ్రీనివాస్, భార్గవ్, మహేందర్, చాట్ల సురేందర్,గిరి,షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఫణింద్ర ,శేరిలింగంపల్లి నేతలు నరేష్,మహేందర్,యాసీన్, బస్వారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...



**నిజాంపేట,జూన్04(సూర్యరేఖ)**మండల కేంద్రంలో తెల్లారుజామునే బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి.ఉదయం లేచి మద్యం ప్రియులు మద్యం తాగడానికి బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం బాబులను ప్రోత్సహించడం జరుగుతుంది.గ్రామంలో మద్యం మత్తులో తరచుగా గొడవలు దిగడం రోడ్లపై వాహనాలు వెళ్లే వారిపై ఇబ్బందులు గురి చేస్తున్నారు.ఇంత జరుగుతున్న మాత్రం అధికారులు పట్టించుకున్న పాపనా పోలేదని,ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మరిపెడ గురుకుల డిగ్రీ కళాశాలలో జూన్ 10న స్పాట్ అడ్మిషన్లు..

విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..
ప్రిన్సిపాల్ ఉమారాణి



**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)**ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(బాలుర) మరిపెడలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం జూన్10న ఉదయం 10గంటలకు కళాశాల ఆవరణలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమారాణి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు తమ దోస్త్ ఐడితో కళాశాలలో హాజరై నేరుగా స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని ఆమె పేర్కొన్నారు.కళాశాలలో డిగ్రీ విద్యతో పాటు వసతి,పోషకాహార భోజనం,దుస్తులు,షూస్,ట్రాలీ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,ఆధునిక లైబ్రరీ,జిమ్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని తెలిపారు .అదేవిధంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్,పోటీ పరీక్షల కోచింగ్,స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు,క్రీడలు,ఆటల ప్రోత్సాహం,సెమిస్టర్ పరీక్షల ఫీజు వంటి సౌకర్యాలు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు.కళాశాలలో బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్),బిఎస్సీ (లైఫ్ సైన్సెస్), బిఎస్సీ (ఫిజికల్ సైన్సెస్,డేటా సైన్స్),బిఏ (కంప్యూటర్స్)కోర్సులు అందుబా టులో ఉన్నాయని తెలిపారు.ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం ప్రిన్సిపల్ 7901097694,బికాం అడ్మిషన్ ఇన్‌చార్జ్ 9908104502,బీజెడ్‌సీ అడ్మిషన్ ఇన్‌చార్జ్ 9949990945,ఎంపీసీఎస్ అడ్మిషన్ ఇన్‌చార్జ్ 9652307007నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.చదువుకు ఖర్చు లేదు..విజయానికి హద్దులు లేవు అనే నినాదంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

## మాజీ కార్పొరేటర్ బన్నాల గీత పర్యవేక్షణలో ఊపుఅందుకున్న బీరప్పగడ్డ స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులు..



**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్లోని లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధిలో శంకరయ్య కిరాణాషాపు వరకు సుమారురూ.34 లక్షలతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్లైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...బీరప్పగడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధిలో శంకరయ్య కిరాణా షాపు నుండి శ్రీనగర్ కాలనీ వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ ని సుమారు రూ.34 లక్షలతో నిర్మిస్తున్నామని,వర్షాపు నీళ్లు పోవుటకు ఈపైప్ లైన్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చేపడుతున్నట్లు వెల్లడించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాదాపుగా 90శాతం పనులు పూర్తి చేసినట్టు ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గుర్తు చేశారు.

# కార్వాన్ డివిజలో తాగునీటి సరఫరా మెరుగుపరచండి..

ఉద్దడి జగదీష్ కుమార్

**నాంపల్లి,హైదరాబాద్,జూన్04(సూర్యరేఖ)** కార్వాన్ డివిజన్ పరిధిలోని సబ్జిమండి,బోయిబస్తీ,అందరూన్ కార్వాన్,దర్యాబాగ్,గంగానగర్,న్యూ గంగా నగర్ ,క్రాంతిభవన్,శివాలయం లేన్,కార్గిల్ నగర్,సాగర్ వీది,దర్జీగల్లి, మరాఠీబస్తీ,శివాజీ నగర్,కార్వాన్ కమాన్ పరిసర ప్రాంతాల ప్రజలు తాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ బృందం జలమండలి కార్వాన్ సెక్షన్ అధికారిని కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉద్దడి జగదీష్ కుమార్ మాట్లాడుతూ...ఈ ప్రాంతాలలో తాగునీటికు అసలు నీటి సరఫరా అందడం లేదని,దీనివల్ల ప్రజలు తమ రోజువారీ అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అదేవిధంగా తాగునీటి సరఫరా సమయాలు రాత్రి వేళల్లో ఆలస్యంగా ఉండటంతో ప్రజలు నీటి కోసం అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని,ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, విద్యార్థులు,ఉద్యోగస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తాగునీటి సరఫరా వ్యవధి రోజురోజుకు తగ్గిపోతుండటంతో ప్రజలకు అవసరమైన మేరకు నీరు అందడం లేదని,దీంతో తాగునీరు,గృహావసరాల కోసం ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పై ప్రాంతాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను అత్యవసరంగా పరిశీలించి నీటి సరఫరా ప్రెషర్ పెంచవలసిందిగాను,అన్ని ప్రాంతాలకు క్రమబద్ధంగా మరియు సమృద్ధిగా తాగునీటి సరఫరా



అందించవలసిందిగాను,ప్రజలకు అనుకూలమైన సమయాలలో నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా,నీటి సరఫరా వ్యవధిని పెంచవలసిందిగా సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివరత్నం,బీజేపీ గోల్కొండ జిల్లా ప్ర.కార్యదర్శి పడాల అనంత కృష్ణ,ఉపాధ్యక్షులు కట్ట నర్సింగ్ రావు,నిరంజన్ బాబు,భగవాన్,శ్యామ్ సుందర్,కట్ల అశోక్,గంజి రగునాథ్,కర్ణకోటి బాలకృష్ణ,భరత్,మొరే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తడి,పొడి వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరగాలి..

రైతులు పంట మార్పిడి విధానం చేపట్టాలి..

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి..

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి..

మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు..





**మరిపెడ,జూన్04 (సూర్యరేఖ)**గ్రామాల్లో తడి పొడి వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరగాలని ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సర్పంచ్ బోడ సోమన్న,ధరావత్ తండాలో సర్పంచ్ తేజ నాయక్,అమ్మనాయక్ తండాలో సర్పంచ్ ధరావత్ పద్మ రుప్లనాయక్,ఎల్లారిగూడెం గ్రామలో సర్పంచ్ బానోత్ శాంతి మల్సూర్ ఆధ్వర్యంలో పంచాయతీలలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు.గ్రామాల్లో వర్షాకాలంలో పారిశుద్య నిర్వహణపై చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో ముందస్తు ప్రణాళికలు,పారిశుద్య నిర్వహణ,ఎలినినో ప్రభావ పరిస్థితుల్లో రైతులు పంటల మార్పిడీ చేసుకోవడం,గ్రామాల్లో ఇంకుడు గంతల నిర్మాణాల ఏర్పాటు,నీటిని పొదుపుగా వాడుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ..రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు.అలాగే గ్రామాల్లో చెత్త సేకరణ ,పారిశుద్ధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.బాల్యవివాహాల నిర్మూలన,డ్రగ్స్ వ్యతిరేక అవగాహన,మహిళల భద్రత,రోడ్డు భద్రత వంటి సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా విద్యుత్ సమస్యలు,తాగునీటి సరఫరా,మహిళా మరియు శిశుసంక్షేమ పథకాలు, ఓటరు నమోదు,ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై గ్రామస్తులకు వివరించారు .ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, ఏఈ హతిరాం, అబ్బాయిపాలెం ఉప సర్పంచ్ షరీఫ్,ఉప సర్పంచ్ మాలు,పంచాయతీ కార్యదర్శులు ముజాఫర్,వినోద్ కుమార్,విప్లవ, నాజియా,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్స్ ,గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిరహిత పాలన మా లక్ష్యం..

మున్సిపల్ లో జరిగిన అవినీతిపై చర్యలు ఉంటాయి..

మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు..



**రామాయంపేట,జూన్04(సూర్యరేఖ)** అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎక్కడ కూడా అవినీతి జరగకుండా చూస్తామని రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు.గతంలో స్థానిక మున్సిపల్ లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా చూస్తామన్నారు. గతంలో జరిగిన అవినీతిపై కూడా విచారణ చేస్తామన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ఆధ్వర్యంలో తాము ప్రజల మెచ్చే పాలన అందిస్తామని,ఎక్కడ కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూస్తామన్నారు.రికార్డు గదికి తాళం వేసిన విషయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరికార్డు గదిని తెరవడం జరిగింది.గతంలో మున్సిపల్ లో చెత్త బుట్టలు,ట్రీగార్డులు,బ్లీచింగ్ పౌడర్ తదితర కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తామన్నారు.అంతేకాకుండా మున్సిపల్ లో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విషయంలో తాము ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)** రాష్ట్ర శాసనసభ స్పీకర్,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కి వికారాబాద్ కి వెళ్లి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని పార్టీల శాసనసభ్యులకు సముచిత స్థానం అసెంబ్లీలో కల్పిస్తూ గౌరవ మర్యాదలు కాపాడుతున్న ప్రసాద్ కుమార్ ఆయురారోగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య,ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,నేమూరీ మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ వెస్ట్ కాలనీని సందర్శించిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ



**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెస్ట్ బ్లాక్ లో డిప్యూటీ కమిషనర్ శైలజ,శానిటైజషన్ డిఈ నీలిమ,లు గురువారం కాలనీని సందర్శించి, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు,ఇబ్బందులను ఓర్పుతో విన్నారు. డిప్యూటీ కమిషనర్ సమస్యల పరిష్కారానికి సంబంధి ంచి తదుపరి చర్యల కోసం జోనల్ కమిషనర్ కి సమగ్ర వినతి పత్రం సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా డీ-మార్ట్ రోడ్,పార్క్, కమ్యూనిటీ హాల్ మరియు దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించి,వాటి అభివృద్ధి,నిర్వహణపై సానుకూలంగా స్పందించారు.కాలనీ సమస్యలను అధికారులకు దృష్టికి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేకల మధుసూదన్ రెడ్డి, కమల్ కుమార్,నరోత్తంరెడ్డి, సందీప్, మల్లికార్జున్,విష్ణువర్ధన్ రెడ్డి తీసుకెళ్లారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



**బెల్లంపల్లి,జూన్04(సూర్యరేఖ)** నెన్నెల్ మండలంలోని జెండా వెంకటాపూర్,చిన్న వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ గురువారం సందర్శించారు.కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నాణ్యత,రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తోందన్నారు. ధాన్యం విక్రయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,వారికి అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు,నీడ,ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు.

## కల్వకుంటలో పిడుగు పడి బర్రె మృతి..




**నిజాంపేట, జూన్04(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడటంతో రైతు ఎన్నె బాలయ్య పాలిచ్చే పాడి బర్రె మృతి చెందడం జరిగింది.80 వేల బర్రె మృతి చెందడం పట్ల రైతు బోరును విలపించాడు.నష్టపోయిన రైతు కుటుంబానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# అరుదైన కిడ్నీ లోపానికి మెడినోవా హాస్పటల్ లో అరుదైనశస్త్రచికిత్స..







ఒకే రోగిలో మూడు క్లిష్ట సమస్యలకు ఒకేసారి చికిత్స అందించిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు..

**మేడ్చల్,జూన్04(సూర్యరేఖ)** మేడ్చల్ పట్టణంలోని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అరుదైన కిడ్నీ సంబంధిత క్లిష్ట సమస్యకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. మేడ్చల్ జిల్లాకు చెందిన 37ఏళ్ల నవీన్ చారి తీవ్ర ఎడమ వైపు నడుము,పొత్తికడుపు నొప్పితో ఆసుపత్రిని ఆశ్రయించారు.వైద్య పరీక్షలు నిర్వహించిన యూరాలజీ నిపుణుడు డాక్టర్ బి. నితేష్,రోగికి పుట్టుకతోనే ఎడమ మూత్రపిండం నుంచి మూత్రాశయానికి ఒకటి కాకుండా రెండు మూత్రనాళాలు ఉన్నట్లు గుర్తించారు.అదనంగా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఏర్పడటంతో పాటు మూత్రపిండంలో స్టాగ్ హార్న్ రాయి ఏర్పడి మూత్రాన్ని సేకరించే భాగాన్ని పూర్తిగా మూసివేసినట్లు నిర్ధారించారు.ఈ మూడు క్లిష్ట సమస్యలను ఒకేసారి పరిష్కరించేందుకు డాక్టర్ బి. నితేష్ నేతృత్వంలోని వైద్య బృందం సుదీర్ఘ శస్త్రచికిత్స నిర్వహించింది.శస్త్రచికిత్సలో భాగంగా అదనపు మూత్రనాళాన్ని తొలగించడం,మూత్ర ప్రవాహానికి అడ్డంకిని తొలగించడం,అలాగే మూత్రపిండంలోని భారీ రాయిని విజయవంతంగా తొలగించారు.శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక వైద్య పర్యవేక్షణ,నొప్పి నియంత్రణ చికిత్సలు అందించగా రోగి ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడటంతో డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.నితేష్ మాట్లాడుతూ. ..పుట్టుకతో వచ్చిన కిడ్నీ నిర్మాణ లోపంతో పాటు ఇలాంటి ఇతర క్లిష్ట సమస్యలు ఒకే రోగిలో కనిపించడం చాలా అరుదని తెలిపారు.రోగికి ఓపెన్ పైలోలిథోటమీ,రోగికి ఓపెన్ పైలోలిథోటమీ,ఆం-హైన్స్ పైలోప్లాస్టి డీజే సెట్టింగ్ వంటి మూడు శస్త్రచికిత్సలకు ఒకేసారి విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు.వైద్యుల సూచనలు, భరోసాతో చికిత్స పొందినట్లు రోగి కుటుంబ సభ్యులు తెలిపారు.

## విజయవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు..

10కేంద్రాల్లో పూర్తయిన ధాన్యం కొనుగోలు..

తహసిల్దార్ రజనీకుమారి



**రామయంపేట,జూన్04(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో10వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా పూర్తి అయినట్లు తహసిల్దార్ రజనీకుమారి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కోమటిపల్లి,శివాయ పల్లి,లక్ష్మాపూర్ కేంద్రాలను సందర్శించారు.మిగతా కేంద్రాలలో కూడా ధాన్యం వారం రోజుల్లో కొలువలు పూర్తయ్యే విధంగా రైస్ మిల్లర్లతో మాట్లాడడం జరిగింది.నాలుగు గ్రామాల్లో 9కేంద్రాలు నడుస్తున్నాయని అవి కూడా తొందర్లోనే కొనుగోలు పూర్తి అవుతుందని ఆమె అన్నారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## కాలం రవీందర్ రెడ్డికి సర్పంచ్ భూక్యాజానకీ రాములు నాయక్ పరామర్శ..



**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మరిపెడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాలం సునీత భర్త కాలం రవీందర్ రెడ్డిని మూలమర్రి తండా సర్పంచ్ భూక్యాజానకీ రాములు నాయక్,ఇరిగేషన్ ఈఈ భూక్యారాములునాయక్ గురువారం ఖమ్మంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వైద్యుల సూచనల మేరకు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు.కాలం రవీందర్ రెడ్డి త్వరగా ఆరోగ్యవంతుడై ప్రజా,సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని వారు కోరారు.వారి వెంట ఉపసర్పంచ్ భూక్యా కిషన్,ఇరిగేషన్ ఈఈ భూక్యారాములు,మండల కాంగ్రెస్ నాయకుడు భూక్యా వెంకన్ననాయక్ తదితరులు ఉన్నారు.

## హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చౌదరి సుప్రభాతరావు..



**రామాయంపేట,జూన్04(సూర్యరేఖ)** మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును బిఆర్ఎస్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు,ఆయన కుమారుడు పృధ్వీరావు,లు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. హరీష్ రావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగింది.ప్రజా నాయకుడు హరీష్ రావు ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు.

## కల్లూరు మున్సిపాలిటీ పరిధి ఎల్లంకి ఎస్టేట్ జామాయిల్ తోటలో ఆకస్మికంగా అగ్ని ప్రమాదం...

గాలికి పెద్ద ఎత్తున ఎగిసి పడిన మంటలు..



**ఖమ్మం,జూన్04(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ సమీపాన జామాయిల్ తోటలో ఆకస్మికంగా అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే అక్కడ ఉన్నస్థానికులు,స్వచ్ఛందంగా స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.అక్కడ ఉన్న స్థానిక నివాస గృహాల ప్రజలకు,సమీపాన ఉన్న రైస్ మిల్లులకు పెద్ద పెను ప్రమాదంగా మారింది.పక్కనే ఉన్న జామాయిల్ తోట దగ్ధమైనది.వెంటనే సత్తుపల్లి ఎమ్మెల్యే అగ్ని ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకొని,వెంటనే అధికారులను, ప్రజాప్రతినిధులను పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసి ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకురావాలని, అధికారులకు ఆదేశాలు జారి చేశారు.చుట్టుపక్కల ఉన్న ప్రజా ప్రతినిధులకు సమాచారం తెలుసుకొని వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న పరిస్థితికి స్పందించి శరవేగం గా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్,సత్తుపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా,వెంటనే పోలీస్,విద్యుత్ శాఖ అధికారులు ఎగిసిపడు తున్న మంటలను ఫైర్ ఇంజన్ మాటలను అదుపులోనికి తెచ్చింది.ఘటన స్థలానికి ముందుగా చేరుకున్న మున్సిపాలిటీ వాటర్ ట్యాంకులు మంటలను కొంతమేర అదుపులోకి తీసుకొనివచ్చారు.ఈ సంఘటనా ప్రదేశాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మోహన్,, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు,పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.


## విశ్వకర్మ మహాసభ జిల్లా జాయింట్ సెక్రటరీగా కుమార్



**నస్పూర్,జూన్04(సూర్యరేఖ)** విశ్వకర్మ సమాజానికి గత రెండు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తూ,సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న బ్రహ్మశ్రీ పాలిక కుమార్ చారిను ఇటీవల అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమించారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకంతో విశ్వకర్మ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోంది.సమాజ బలపరచడం, సమస్యల పరిష్కారం,యువతలో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా నస్పూర్ ప్రాంతానికి చెందిన బ్రహ్మశ్రీ పాలిక కుమార్ చారి మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి బాధ్యతను అప్పగించినందుకు నౌండ్ల సంతోష్ చారికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా విశ్వకర్మ బంధువుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని,సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మరిపెడలో శ్రీబ్రమరాంభిక అమ్మవారి ఆలయ నిర్మాణానికి

మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్ రెడ్డి రూ.1,11,116 విరాళం..



**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** మరిపెడ గ్రామంలోని పురాతన శివాలయ ప్రాంగణంలో నిర్మించనున్న శ్రీబ్రమరాంభిక అమ్మవారి ఆలయ నిర్మాణానికి మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్ రెడ్డి రూ.1,11,116 విరాళంగా గురువారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణ కార్యక్రమం గురించి వివరించగా,ఆమె ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.1,11,116 విరాళంగా ప్రకటించారు.ఆలయ నిర్మాణం కోసం అందించిన ఈవిరాళంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ,చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.శ్రీబ్రమరాంభిక అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం కల్పించబడుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల రవి,దారం దేవేందర్,గంధసిరి భిక్షపతి,గర్రెపెల్లి కాంతారావు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామంలో పలు కార్యక్రమాలకు హాజరైన మట్టా దయానంద్





**ఖమ్మం,జూన్04 (సూర్యరేఖ)** కల్లూరు మండలం రావికంపాడు గ్రామానికి చెందిన వల్లబోయిన రామయ్య కుమారుడు వల్లబోయిన నాగేంద్ర ఇటీవల ప్రమాదశాస్థ చెరువులో పడి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ వారి కుటుంబ సభ్యులు పరమర్శించారు.అదేవిధంగా చెన్నూరు గ్రామానికి చెందిన మన్నే చంటితల్లి మన్నే అచ్చమ్మ దశ దినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన నడిపల్లి సత్యావతి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. అదే గ్రామానికి చెందిన గండ్ర ఉపేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన కోలా నాగేశ్వరరావు భార్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు మరియు అదే గ్రామానికి చెందిన గొర్రెపాటి అర్జున్ రావు మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్,కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రూ అర్జున్ రావు,కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,కల్లూరు కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధి నిధులు మంజూరు చేయండి..






మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.సీఎం రేవంత్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులు,వాటికి అనుమతితో పాటు కేటాయించాల్సిన నిధులకు సంబంధించిన వివరాలను అందజేశారు.ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాప్రాసర్కిల్ లో అభివృద్ధి పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చేపట్టడంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు,తాగునీరు,వర్షపు నీటి కాలువలు మరియు కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. రహదారులు చాలా కాలంగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు.కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. వీటికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు.కాప్రా సర్కిల్ లోని పనుల వివరాలు కాప్రా డివిజన్ కృష్ణానగర్,సింధూర్ కాలనీ,శ్రీశివసాయి నగర్ఉలక్ష్మీనగర్ ఇంటర్నల్ లేన్లలో,సాకేట్ కాలనీ రోడ్ నెం.10,లేన్ నెం16,లేన్ నెం.17లో సీసీ రోడ్ల,హనుమాన్‌పూర్ కాలనీ ఇంటర్నల్ లేన్ల నుండి సీసీ రోడ్లు,నిర్మలా నగర్‌లో యునైటెడ్ చర్చి నుండి సిడిఎంఎ కాంపౌండ్ వాల్ వరకు బీటీ రోడ్లు,గెలీలియో నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం,ఎ.ఎస్.రావునగర్ డివిజన్--కమ్యూనిటీ హాల్ లేన్,భవానీనగర్, మహేష్ నగర్ మరియు సౌత్ కమలానగర్ రోడ్ నెం.1,2ఉ3లో సీసీ రోడ్లు,జిఎన్రెడ్డి నగర్,పోచారమ టెంపుల్,శ్రీరంగార్ కాలనీ మరియు న్యూశ్రీనివాస్ నగర్‌లో సీసీ రోడ్లు,పంచవటి కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ హెచ్ బి.కాలనీ డివిజన్ రాజీవ్ నగర్‌లో 3-5-24/70 ఇంటి వద్ద వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సీసీ రోడ్లు,అశోక్ నగర్‌లో మసీదు వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సీసీ రోడ్లు,మంగాపురంకాలనీలో హెచ్‌ఓ.వైభవ్ నిలయం వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సీసీ రోడ్లు, మల్లాపూర్ డివిజన్ చాణక్యపురి,బాబానగర్, మల్లికార్జుననగర్ మరియు దత్తాత్రేయనగర్‌లో సీసీ రోడ్లు,ఎస్ వి.నగర్,భవానీనగర్‌లో సీసీ రోడ్లు,చాణక్యపురి మరియు దత్తాత్రేయనగర్‌లో పార్కుల అభివృద్ధి,పితల్ బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం,గ్రీన్‌హిల్స్ కాలనీలో నాలాపై స్లాబ్ వేసి కవర్ చేయడం,నాచారం డివిజన్ రాంరెడ్డినగర్, హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్లు,సంస్కృతి హిల్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్,భైకా సమాజం నుండి వార్డు ఆఫీస్ మరియు కల్లుకాంపౌండ్ రోడ్ వరకు జజ రోడ్లు,షాన్లీ గార్డెన్ నుండి ఇందిరానగర్ఉ ఇండస్ట్రియల్ లిమిట్స్ నుండి అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ వరకు సీసీ రోడ్లు,సాయిబాబా టెంపుల్ నుండి శివనర్సింగ్ హోమ్ వరకు సీసీ రోడ్లు,రాఘవేంద్రనగర్‌లో జాన్సన్ గ్రామర్ స్కూల్ మెయిన్ గేట్ ఇంటర్నల్ లేన్లలో సీసీ రోడ్లు, హెచ్‌ఎంటి నగర్‌లో స్ట్రీట్ నెం.2,స్ట్రీట్ నెం.3,స్ట్రీట్ నెం.11ఇంటర్నల్ లేన్లలో సీసీ రోడ్లు,ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,అంజిరెడ్డి,హెచ్‌ఆర్.మోహన్,కాప్రా సాయి గౌడ్,విఠల్ నాయక్,ఉపేందర్ రెడ్డి,మహేష్ యాదవ్ ,నూతులకంటి రాజు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి..






వర్షాకాలంలో నీటి సంరక్షణ చేపట్టాలి..
మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు

**రామయంపేట,జూన్04(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని,పట్టణ ప్రజలు కూడా అందుకు సహకరించాలని రామయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు అన్నారు. గురువారం ప్రజాపాలన-ప్రగతిప్రాణాళికలో భాగం గా రామాయంపేట మున్సిపాలిటీ 3,4,5వ వార్డులలో మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు వార్డులలో సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్లు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ,పట్టణ అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యూత్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను మరియు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన చర్యల గురించి నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని భవిష్యత్తు తరాలకు ప్రజలందరూ మార్గదర్శకంగా బాధ్యతగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పడం జరిగింది.పట్టణ అభివృద్ధి జరగాలంటే ప్రజలు కూడా తమకు సహకరిస్తేనే సాధ్యమవ ుతుందన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డుల్లో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి..
ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్



**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను గ్రామ,వార్డు స్థాయిలోనే గుర్తించి పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.గురువారం మరిపెడ పట్టణంలోని 4వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.వార్డు సభలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తాయని,ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.మౌలిక సదుపాయాల కల్పన,పారిశుధ్యం,తాగునీరు,విద్య,వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతిశాఖ అధికారి ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని,ప్రజల నుండి వచ్చిన వినతులు,ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని,ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి,ఇన్‌చార్జి ఏడీఏ శ్రీదేవి,ఎంఈవో గాదె అనితాదేవి,వైద్యాధికారి రవినాయక్,మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్,విద్యుత్ శాఖ ఏఈ మహమూద్,వార్డు కౌన్సిలర్లు మెరుగు రాము, పానుగోతు రాములు,జాటోతు సురేష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, నాయకులు షేక్ అఫ్జల్,గుండగాని వెంకన్న,భాషిపంగు రవికాంత్, గుండగాని వేణు,గంధసిరి బిక్షపతి,చెన్నూరు మహేష్,యాకుబ్ పాషా, రాములు, రవి,అంగన్‌వాడీ సిబ్బంది,ఆర్పీలు, వివిధ శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం..

తహసిల్దార్ రజనీకుమారి



**రామాయంపేట,జూన్04(సూర్యరేఖ)** ఓటర్ జాబితా ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రామాయంపేట తహసిల్దార్ రజిని కుమారి తెలిపారు.గురువారం మండల పరిధిలో వెంకటాపూర్, శివాయపల్లి గ్రామాల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. .2002 తర్వాత ఓటర్ కార్డ్ పొందినవారు బిఎల్‌ఓను సంప్రదించాలన్నారు.అలాగే మార్పులు చేర్పులు చేసుకునేందుకు మంచి అవకాశం ఉందని ఆమె తెలిపారు.

## నాచారం డివిజన్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి..

జలమండలి ఈడికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



**ఉప్పల్,జూన్04(సూర్యరేఖ)**నాచారం డివిజన్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఈ.డి పంకజని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు.ఇప్పటికే నాచారం డివిజన్లోని చాలావరకు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించామని,మిగిలిన కొన్ని పనులకు నిధులు మంజూరు చేసినట్లయితే డివిజన్లో డ్రైనేజీ సమస్యలు పూర్తిగా తీరుతాయని తెలియజేశారు.అలాగే కొన్ని మంజూరైన రోడ్ల డ్రైనేజీ ఏర్పాటు కాకపోవడం వల్ల ఆగిపోయాయని ఈడి.దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ నర్సాపూర్ ఎమ్మెల్యే కార్యక్రమం..



**కౌల్చారం,జూన్04(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజాసమ స్యల పరిష్కారం కోసం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నర్సాపూర్ నియోజకవర్గం లో ఏగ్రామంలోనైనా సమస్యలు ఉంటే వాటిని నేరుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి యుడయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించబడుచున్నందున మీ సమస్య-మా పరిష్కారం 7075518752 నెంబర్ కు నేరుగా మాట్లాడవచ్చునని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.

## ప్రీప్రైమరీ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ..




**మంథని,జూన్04(సూర్యరేఖ)** మండలంలోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఇన్‌స్ట్రక్టర్,ఆయా పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2026--27విద్యా సంవత్సరానికి గాను 10నెలల కాలపరిమితితో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు .విద్యానగర్,కళ్యాణిఖని, రామకృష్ణాపూర్ టౌన్,భగత్ సింగ్ నగర్,అలాగే ఎంపీయుపీఎస్ కోటేశ్వరరావుపల్లి పాఠశాలల్లో ఈ ఖాళీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ పోస్టులకు అర్హతలుగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్మీడియట్,ఆయా పోస్టులకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికను మెరిట్ ఆధారంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు జూన్ 4నుండి 8వ తేదీ వరకు సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తులు సమర్పించాలని మండల విద్యాధికారి రమేష్ సూచించారు.

# ప్రజలకు చేరువగా ప్రజాపాలన కార్యక్రమం..






**మందమర్రి,జూన్04(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఇందులో వార్డు నెం.1దుర్గామాత షెడ్ సమీపం (యాపల్),వార్డు నెం.2 శ్రీరామ గ్రౌండ్(యాపల్),వార్డు నెం.3 అయ్యప్ప దేవాలయం వద్ద వాటర్ ట్యాంక్ పరిసరాలు,వార్డు నెం.4కమ్యూనిటీ హాల్ (షిర్కెట్),వార్డు నెం.5 ఆర్కే-1 సుభాష్ నగర్ ట్యాంక్ ప్రాంతం,అలాగే వార్డు నెం.6 పరిధిలో రామకృష్ణాపూర్ గ్రామం నర్లాపూర్ యూపీఎస్ పాఠశాల సమీపాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ...ప్రజాపాలన ప్రగతి నివేదికతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు సన్నద్ధత చర్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కాలువల శుభ్రపరచడం, పూడిక తొలగింపు,తాగునీటి సరఫరాలో సమస్యలు ఉంటే వెంటనే మున్సిపాలిటీకి సమాచారం ఇవ్వడం, వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం,రోడ్లు, వీధి దీపాల నిర్వహణ,ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 అమలు,జల్ సంచయ్--జనభాగీదారి కార్యక్రమం కింద రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ (ఆర్.డబ్ల్యు.హెచ్.ఎస్ పిట్స్) ఏర్పాటు,మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ,ప్రజా ఫిర్యాదుల తక్షణ పరిష్కారం,అలాగే మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన వంటి అంశాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణప్రసాద్,శానిటరీ ఇన్స్పెక్టర్ వి.వసంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.గోపీకృష్ణ,సిస్టమ్ మేనేజర్ ఏ.శిరీష్,డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత వార్డు అధికారులు,స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,
ఉద్యమకారుడు ఎర్రోళ్ల యాదయ్య



**రాజేంద్రనగర్,జూన్04(సూర్యరేఖ)**మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఉద్యమకారుడు ఎర్రోళ్ల యాదయ్య ఆకాంక్షించారు.గురువారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని హరీష్ రావును ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీష్ రావుకు పూలమొక్కను అందించి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీలో నిరంతరం శ్రమిస్తూ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలిచిన మహానీయుడు హరీష్ రావు అని కొనియాడారు.అలాంటి నాయకుడు హరీష్ రావును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి నాయకుడు,కార్యకర్త పని చేయాలని సూచించారు.హరీష్ రావు తన నిరంతర ప్రజాసేవతో,అద్భుతమైన నాయకత్వ పటిమతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి,తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నట్లు తెలిపారు. హరీష్ రావు తన నిరంతర ప్రజాసేవతో, అద్భుతమైన నాయకత్వ పటిమతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి,తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు ఎర్రోళ్ల యాదయ్య,వీర్లపల్లి నవీన్,గిరిబాబు,విజయ్,జీఎం ఖాన్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) వెంకట్ రెడ్డికి పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)గా పదోన్నతి ..



**రాజేంద్రనగర్,జూన్04 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)వెంకట్ రెడ్డికి పదోన్నతి లభించింది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)గా నియమించింది. ప్రమోషన్‌తో పాటు ఆయనను రాజేంద్రనగర్ నుంచి పెద్దపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజేంద్రనగర్ ఆర్డీవోగా పనిచేసిన వెంకట్ రెడ్డి తన విధుల్లో సమర్థవంతంగా పనిచేసి మంచి గుర్తింపు పొందారు.ఆయనకు పదోన్నతి రావడంతో అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## ప్రజాపాలన-ప్రగతినివేదికలో భాగంగా గ్రామసభ..



**మనోహరాబాద్, జూన్04(సూర్యరేఖ)**మనోహరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో 'ప్రజాపాలన-ప్రగతి నివేదిక' 99యాక్షన్ ప్లాన్లో భాగంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగింది.?ఈ కార్యక్రమానికి సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామసభలో క్రింది ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.వర్షాకాల సన్నద్ధత మరియు వరద నిర్వహణ-భద్రతా చర్యలు, ?సురక్షిత తాగునీరు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ,?'జల సంరక్షణ-మన సంరక్షణ'లో భాగంగా నీటి పొదుపు మరియు వన మహోత్సవంలో మొక్కల పెంపకం,?ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చర్చలలో భాగంగా మన గ్రామ అభివృద్ధి ప్రణాళికలు మరియు రాబోయే రోజుల్లో చేపట్టబోయే పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.?ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ యాదయ్య,ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్,మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్,హెడ్మాస్టర్ మాధవి,ఏఎన్ఎం జానా భాయి,ఆశా వర్కర్ మంద రత్న,గ్రామ సెక్రెటరీ రజిత,ఉపసర్పంచ్ ఈమ్మడి దుర్గమ్మ,వార్డు సభ్యులు,ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బెల్లంపల్లి బస్తీలో నూతన కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ..



**బెల్లంపల్లి,జూన్04(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీ19వ వార్డులో కల్వర్టు కుంగిపోవడంతో ప్రజలు,వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు,మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు ఆధ్వర్యంలో నూతన కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఆమోదించిన తీర్మానం మేరకు మున్సిపల్ గ్రాంట్ నిధుల నుంచి రూ.5లక్షలతో ఈ కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ...నూతన కల్వర్టు నిర్మాణంతో బస్తీ ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ షేక్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ గౌస్,కాంపెల్లి శ్రీనివాస్, ప్రదీప్,ఈట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలు ఈ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఏడో వార్డు మెంబర్ యాదగిరి



**కొల్చారం,జూన్04(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని కొంగోడ్ గ్రామంలో ఏడవ వార్డులో మన్నే శంకరమ్మ కొద్దీ రోజులనుండి అనారోగ్యాంగా ఉంటూ 5 రోజుల క్రితం చనిపోవడం జరిగింది.కుటుంబ పోషణ పరిస్థితి విషయం తెలుసుకున్న వార్డు మెంబర్ యాన్నారం యాదగిరి అంతక్రియల్లో పాల్గొని ఐదు రోజుల కార్యక్రమానికి తనవంతు సహాయంగా కుటుంబానికి రూ.4వేలు అందజేశారు.అనంతరం యన్నారం యాదగిరి మాట్లాడుతూ ...గ్రామంలో పేద ప్రజలకు చిన్న చిన్న అవసరాలు కష్టాలు వచ్చినప్పుడు నావంతు సహాయం అందిస్తానని అయన అన్నారు.ప్రజలందరు సస్యశామాల వాతావరమణంలో అందరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ఎల్లపుడు తలుచుకుంటానని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,అరుణ్,ఏగొండ రాజు, ధరణి రాజు,తుపాకుల అశోక్,తుపాకుల మల్లేశం,గుర్రాల ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్..



**శివంపేట,జూన్04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ సహకారంతో ముంద్రాతి మౌనికకి రూ.36,000ల చెక్కును అందజేయడం జరిగింది.. వైద్య ఆరోగ్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు నిమ్మిత మాత్రలకు చిన్న సహాయంగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందిస్తున్నామని ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజీ ఆర్ యువసేన అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నాగరాజు,పిల్లి నర్సింలు,బోన్ లింగం,కొత్తపల్లి నాగరాజు,పిల్లి సురేష్,పిల్లి నరేష్,రంగప్ప బాలరాజ్, ముంద్రాతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ ఆకస్మిక బదిలీ..



**జన్నారం,జూన్04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం విద్యుత్ శాఖ ఏఈ లచ్చన్నను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో రాత్రి పగలు సమయం తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్ కోతతో స్థానికులు ఇబ్బందులకు గురవుతూ వర్షం గాలి వాన లేకపోయినా గంటల తరబడి విద్యుత్ కోతపై పలువురు ప్రశ్నించిన విద్యుత్ శాఖ ఎఇ డొంక తిరుగుడు సమాధానాలు చెప్పడం కిందిస్థాయి సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలువురు ఆగ్రహానికి గురై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.తక్షణమే స్పందించిన ఉన్నతాధికారులు జన్నారం విద్యుత్ శాఖ ఏఈ లచ్చన్నను జైనుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

# పలు గ్రామాల్లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు..





**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఈ సభల్లో విస్తృతంగా చర్చించారు.మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సర్పంచ్ బోడ సోమన్న, గుండెపుడి గ్రామంలో సర్పంచ్ లకావత్ రవి,ధరావత్ తండాలో సర్పంచ్ తేజనాయక్,డీఎస్ఆర్ జెండాల తండాలో సర్పంచ్ గుగులోత్ రమేష్ నాయక్,అమృ నాయక్ తండాలో సర్పంచ్ ధరావత్ పద్మరూప్ల నాయక్,బురహాన్‌పురంలో సర్పంచ్ గుగ్గిళ్ల వెంకటమ్మ,తాళ్ల ఊకల్‌లో సర్పంచ్ తప్పెట్ల శ్రీనివాస్,ఎల్లారిగూడెంలో సర్పంచ్ బానోత్ శాంతి మల్సూర్,బీచ్ రాజుపల్లిలో సర్పంచ్ జరుపుల పద్మ బద్రు,గిరిపురంలో సర్పంచ్ బాదావత్ నీలా సైదులు,యలమంచి తండాలో బానోత్ భద్రు,పురుషోత్తమాయగూడెంలో సర్పంచ్ వాళ్లందాసు వెన్నెల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని అన్నారు.ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన,తాగునీరు,పారిశుధ్యం,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా ప్రజలు సహకరించాలని,గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు సూచించారు.గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు,వినతులను నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం..



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భవానీకాలనీలో రోడ్ల పనుల పరిశీలనలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,జూన్04(సూర్యరేఖ)** అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపుతున్నామన్నారు .గురువారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవానీకాలనీలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు.కాలనీలో రూ.2.51 కోట్ల వ్యయంతో మంజూరైన నూతన రోడ్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు,జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యేకాలనీలోని పలు వీధులను సందర్శించారు.ఎక్కడెక్కడ రోడ్ల నిర్మాణం చేపట్టాలి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎలా పనులు ప్రారంభించాలి అనే అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీవాసుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.2.51 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు.పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా త్వరితగతిన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.అదే సమయంలో నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని,ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.రోడ్ల విస్తరణ, డ్రైనేజీ ,నిర్మాణం వంటి పనులను సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంపులతో క్రీడాకారులకు ప్రోత్సాహం..



జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**శంషాబాద్,జూన్04(సూర్యరేఖ):** సమ్మర్ క్యాంపులతో క్రీడాకారులకు ప్రోత్సాహం దొరుకుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. క్రీడాకారులు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ - 2026 ముగింపు వేడుక వైభవంగా నిర్వహించారు.ఈ వేసవి క్రీడా శిబిరం ఏప్రిల్ 25నుండి మే 31వరకు విజయవంతంగా నిర్వహించబడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ముగింపు వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా నిలిచిన క్రీడాకారులను బహుమతులు అందజేశారు .తెలంగాణ ప్రభుత్వం,జీహెచ్ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రైజింగ్,99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి యేడాది జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

## వడదెబ్బతో సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి మృతి



**మందమర్రి,జూన్04(సూర్యరేఖ)** తీవ్ర ఎండల ప్రభావంతో వడదెబ్బకు గురై సింగరేణి ఉద్యోగి మృతి చెందిన ఘటన మందమర్రి పట్టణంలో విషాదాన్ని నింపింది. మార్కెట్ సమీపంలో నివాసముంటున్న సింగరేణి ఏరియా సెక్యూరిటీ విభాగంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బట్టారి చంద్రమౌళి బుధవారం తన విధుల్లో భాగంగా రోజంతా ఎండలో విధులు నిర్వహించిన అనంతరం ఇంటికి చేరుకున్న ఆయనకు అకస్మాత్తుగా అస్వస్థత కలిగింది.వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక కేకే డిస్పెన్సరీకి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా,అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారిగా పేరున్న చంద్రమౌళి ఆకస్మిక మరణం సహోద్యోగులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి



**రామకృష్ణాపూర్,జూన్04(సూర్యరేఖ)** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1,2,15వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుంచి వినతులు, సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే వార్డుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన,పెండింగ్ పనుల పూర్తి విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి వినతిని పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్,వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత--శ్రీనివాస్,కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స




**రామకృష్ణాపూర్,జూన్04(సూర్యరేఖ)** సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో మరో కీలక వైద్య సేవ విజయవంతమైంది.ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ విక్రమ్,డాక్టర్ నరేష్,అనస్తీషియా వైద్యులు డాక్టర్ మధుకర్,డాక్టర్ రామ్ మైత్రి,ఓటీ ఇన్‌చార్జ్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో ఒక రోగికి మోకాలి మార్పిడిని(రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి కోలుకుంటున్నట్లు ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎం. మధు కుమార్ తెలిపారు.ఈ శస్త్రచికిత్సలో ఉన్నత నాణ్యత ప్రమాణాలు కలిగిన స్ట్రైకర్ ఇంప్లాంట్స్‌ను ఉపయోగించినట్లు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు,పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సహకారంతో ఆసుపత్రిలో వివిధ ప్రత్యేక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.

# పట్టణాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి..

ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు
నాయక్ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..
మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్ రెడ్డి
మరిపెడ మున్సిపాలిటీ 1,2,3వ వార్డుల్లో వార్డు సభలు..



**మరిపెడ,జూన్04(సూర్యరేఖ)** మరిపెడ పట్టణాభివృద్ధికి ప్రజలందరూ సహకారం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్ రెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిపెడ పట్టణంలోని 1,2,3వ వార్డుల్లో గురువారం వార్డు సభలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు.ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ఇది దోహదపడుతుందని తెలిపారు.ప్రతి వార్డులో ఉన్న ప్రజాసమస్యలను వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో మున్సిపాలిటీని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వార్డు స్థాయిలోనే గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు వార్డు సభలు దోహదపడతాయని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి,మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి,ఎంఈవో అనిత రెడ్డి,వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి,విద్యుత్ శాఖ ఏఈ మహమూద్,ఏఈవో అరవింద్,వార్డు కౌన్సిలర్లు తిరుపతి,బానోత్ భద్రమ్మ శ్రీను,పానుగోతు రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి బిక్షపతి,చెన్నూరు మహేష్,అనంతగిరి శ్రీను,











అంగన్‌వాడీ సిబ్బంది,ఆర్పీలు, అధికారులు,స్థానిక నాయకులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరి ప్రగతికి ఊపిరి పోసిన '99రోజుల ప్రణాళిక': రామంతాపూర్ గ్రామసభకు జన జాతర..



ఒకే వేదికపైకి వచ్చిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు..
అభివృద్ధి,శాంతిభద్రతలపై డీఎస్పీ నరేందర్ గౌడ్ కీలక దిశానిర్దేశం
పంటల సాగు,సబ్సిడీలు,ప్రమాదాల నివారణపై విస్తృత చర్చ



**మసాయిపేట,జూన్04(సూర్యరేఖ)** గ్రామసమగ్ర ప్రగతి,ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా రామంతాపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా'99రోజుల ప్రణాళిక' ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు.ఈ సభకు ప్రజాప్రతినిధులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఒకే వేదికపైకి రావడం విశేషం.పరస్పర సమన్వయంతో,పారదర్శకంగా గ్రామ ప్రగతికి బాటలు వేసేలా ఈ సమావేశం సుదీర్ఘంగా సాగింది.ఈ గ్రామసభకు ముఖ్యఅతిథులుగా డీఎస్పీ నరేందర్ గౌడ్,స్థానిక ఎస్ఐ చైతన్యరెడ్డి,ఎంపీడీఓ విఘ్నేశ్వర్,మరియు స్థానిక సర్పంచ్ భవాని సౌందర్యరఘుపతి హాజరయ్యారు. అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి సామాన్య ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంటల సాగు,సబ్సిడీలపై అవగాహన.. ప్రస్తుత కాలానికి అనుగుణంగా రైతులు లాభసాటిగా ఉండేందుకు ఏఏ పంటలు సాగు చేయాలి,తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు ఎలా మొగ్గు చూపాలో వ్యవసాయ అధికారులు వివరించారు.ప్రభుత్వం నుంచి అందే వివిధ రకాల సబ్సిడీలు,రాయితీ విత్తనాలు,వ్యవసాయ యంత్రాల సరఫరా గురించి రైతులకు వివరించి,వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు.. గ్రామాల్లో మరియు ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీఎస్పీ నరేందర్ గౌడ్,ఎస్ఐ చైతన్య రెడ్డి ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,సిసి కెమెరాల ఏర్పాటు,రాత్రి వేళల్లో గస్తీ పెంచడం,సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామ పరిధిలోని మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు,సైన్ బోర్డుల ఏర్పాటుతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మొక్కల పెంపకం-పర్యావరణ పరిరక్షణ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున చెట్లు నాటాలని అధికారులు పిలుపునిచ్చారు. ఇంటింటికీ నీడను,పండ్లను ఇచ్చే మొక్కలతో పాటు,వీధుల్లో ఎలాంటి చెట్లను నాటాలి,నాటిన మొక్కలను ఎలా సంరక్షించాలి అనే అంశాలపై చర్చ సాగింది.గ్రామ హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.స్థానిక ప్రజలు తమ పరిధిలోని తాగునీరు,అంతర్గత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు వీధి దీపాల వంటి పలు మౌలిక వసతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఎంపీడీఓ మరియు సర్పంచ్ నిర్దేశిత 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు,గ్రామ పెద్దలు,మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు

**విదేశీ పెట్టుబడుల కోసం యత్నాలు**

**న్యూఢిల్లీ :** ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పన్ను చెల్లిస్తున్నారు. 12 నెలల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై ఈ పన్ను విధిస్తారు.దీనికి తోడు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై 20 శాతం విత్‌హోల్డింగ్ పన్ను కడుతున్నారు. గతంలో దీనిపై ఉన్న 5 శాతం రాయితీ రేటును 2023 లోనే కేంద్రం తొలగించింది. అయినా ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలను అడ్డుకునేందుకు పన్ను కోతలు విధించాలనే డిమాండ్లు వచ్చాయిదేశ విదేశీ మారక నిల్వలను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరికొన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకోవచ్చని అధికారిక వర్గాలు అంటున్నాయి. మూలధన లాభాలపై పన్నులను తగ్గించడం గురించి ఇన్వెస్టర్ల అభిప్రాయాలను వినడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రకటించారు. ఆమె ప్రకటన చేసిన కొద్ది రోజుల్లోనే కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు రావడం గమనార్హం.

## మెడికల్ బోర్డుల నిర్వహణకు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం



**రామకృష్ణాపూర్,జూన్04(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలని కోరుతూ టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.మందమర్రి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక ఉత్తర్వుల జారీ, విజిలెన్స్--మారుపేర్ల సమస్యల పరిష్కారం, కార్మికులపై విధించిన డిస్మిస్ ఉత్తర్వుల ఉపసంహరణ, ఇన్‌కమ్ టాక్స్ మొత్తాల చెల్లింపు, తెలంగాణ ప్రభుత్వ బకాయిల వసూళ్ల,కొత్త బొగ్గు గనుల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ దబ్బేటి సంతోష్ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్‌మెంట్ జెఈ విజయ్ కుమార్, సీనియర్ ఓవర్‌సీర్ ఆర్. వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు కన్నం రవి,మల్లేశ్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని 13మంది రౌడీ షీటర్ల బైండోవర్

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం..



**రాజేంద్రనగర్,జూన్04(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ జోన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటానికి,నేరాలను అదుపు చేయడానికి పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని రాజేంద్రనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు.శాంతిభద్రతలను కాపాడేందుకు రౌడీయిజాన్ని కట్టడి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు చూడడమే తమ ప్రధాన విధిగా అభివర్ణించారు.ఇందులో భాగంగా అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని 13మంది రౌడీ షీటర్లను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేసినట్లు వివరించారు.బైండోవర్ అయిన వారిలో ఎంఎం పహాడీకి చెందిన మహమ్మద్ మోయినుద్దీన్(34),మహమ్మద్ షాబాజ్ ఖాన్(25),మహమూద్ నగర్ కు చెందిన ఎండీ ఖదీర్(43),అత్తాపూర్ నౌనెంబర్ కు చెందిన ఎండీ యాసీన్(35),సులేమాన్ నగర్ కు చెందిన సయ్యద్ ఇమ్రాన్ (29),మహమ్మద్ అజ్మత్ (30),అసద్ బాబా నగర్ కు చెందిన షేక్ రషీద్ (31),ఎమ్ఎమ్ పహాడీకి చెందిన మొహమ్మద్ ఒమర్(24),అదే ప్రాంతానికి చెందిన సయ్యద్ జకరియా అహ్మద్ అలియాస్ షాఫెజ్(23),సులేమాన్ నగర్ కు చెందిన మహమ్మద్ యూసుఫ్ అలియాస్ యూసుఫ్ మాము(48),ఎమ్ఎమ్ పహాడీకి చెందిన ఎండీ అలీ ఖాన్(34),నౌ నెంబర్‌కు చెందిన ఎస్కా కుర్బాన్(31), సులేమాన్ నగర్ కు చెందిన మహమ్మద్ షరీఫ్(27) లు ఉన్నట్లు తెలిపారు.సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ మూకలపై రాజేంద్రనగర్ జోన్ పరిధిలో నిరంతరం నిఘా కొనసాగుతుందని అన్నారు.చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో గవినోళ్ల శ్రీనివాస్ అరెస్ట్





**దామరగిద్ద,జూన్04(సూర్యరేఖ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట్ జిల్లా పర్యటన సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని,ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని, జిల్లా సమస్యలు తీర్చాలని,జిల్లాకు రావాల్సిన నిధులు జిల్లాలో ఉండాల్సిన పంచాయతీ రాజ్ ఎస్ఈ కార్యాలయం వికారాబాద్ లో ఉందని,దేవాదాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం మహబూబ్ నగర్ లో ఉందని ఇంకా జిల్లాలో ఎస్పీ కార్యాలయం,యితార రోడ్ల సమస్య లు పరిష్కారం చేయాలని అడిగితే పోలీసుస్టేషన్ లో ముందస్తు అరెస్ట్ చేయడం దారుణమన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం తప్పదని హెచ్చరించారు.

# అనుచరులకే కాంట్రాక్టులను కట్టబెడుతున్న స్థానిక ఎమ్మెల్యే..

ఏళ్ల తరబడి పెండింగ్ లోనే అనేక పనులు..
నిధుల సరిపోవడం లేదంటూ అంచనాల పెంపు..
అయినా పరిష్కారం కాని ప్రధాన పనులు..
ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి








**రాజేంద్రనగర్,జూన్04(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి గాడీ తప్పుతుందని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. తనకు నచ్చిన వారికి కాంట్రాక్టులను అప్పజెబుతూ పనులను పూర్తిగా చేయకుండా చోద్యం చూస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు.కాంట్రాక్టర్లు సైతం అంచనాలను పెంచుతూ కమిషన్లను నొక్కుతున్నారని విమర్శించారు.ఇందులో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాత్ర లేకపోలేదని మండిపడ్డారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... సుమారు రెండు దశాబ్దాల క్రితం,గత 2007మార్చి 18వ తేదీన మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్ కాంప్లెక్స్ ను రూ.ఐదు కోట్ల అంచనాతో ప్రారంభించారని గుర్తు చేశారు.కానీ రూ.ఐదు కోట్లు సరిపోక మరో రూ.ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగిందని,ఇలా 4 సార్లు అంచనాలు వేస్తూ దాదాపుగా రూ.20 నుంచి రూ.30 కోట్ల ఖర్చు చేశారన్నారు.అయినా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మాత్రం ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదని మండిపడ్డారు.వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న తిండికి కొదవే ఉండదు అన్నట్లు ఎమ్మెల్యే అనుచరుడు కాంట్రాక్టర్ అయితే పనులు జరిగినా,జరగకున్నా బిల్లు వస్తే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు .కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పూర్తి కాకముందే ఎన్నికలు రావడంతో హడావిడిగా ప్రారంభించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నిర్వాకాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.ఇది సరిపోదు అన్నట్లుగా నర్సాబాయికుంట సుందరీకరణ పేరుతో 10 సంవత్సరాలకు ముందు గత 2016 మే 6 వ తేదీన రూ.కోటి 15 లక్షల 35 వేలతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా శంకుస్థాపన చేశారన్నారు.కొన్ని రోజులు జేసీబీతో భూ భాగాన్ని చదును చేశారని,నిధులు సరిపోవట్లేదని చెప్పి మళ్ళీ దాదాపుగా రూ.కోటి మంజూరు చేయించి తూతూ మంత్రంగా ఒక తూము వద్ద రెండు కాంక్రీట్ దిమ్మలు కట్టి చెరువు కట్టకు రాళ్లపేర్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.పని మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా వదిలేసి ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. నర్సాబాయికుంటలో పందికొక్కులు పడ్డట్లు వ్యవహారం సాగుతుందన్నారు.చుట్టుపక్కల కాలనీ వాసులు,బస్తీ ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు.నర్సాబాయికుంట సుందరీకరణ పేరుతో కేటాయించిన నిధులు పక్కదారి మళ్లించకుండా దృష్టి పెట్టాలని ప్రకాష్ గౌడ్ నర్సాబాయికుంట సుందరీకరణ పార్కుకు కేటాయించిన నిధులు సక్రమంగా పని జరిగేటట్టు చూడాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మేల్కొని పనులు పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# పీడీఎస్‌యూ రాష్ట్ర విద్య-వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి




**నారాయణపేట,జూన్04(సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఈ నెల 11 నుండి 14 వరకు పీడీఎస్ యూ రాష్ట్ర రాష్ట్ర విద్య-వైజ్ఞానిక తరగతులను నిర్వహిస్తున్నారు.ఈ తరగతులను విద్యార్థులు,మేధావులు,ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో పి.డి.ఎస్.యు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ హాజరై మాట్లాడుతూ..అణచివేతకు,అన్యాయానికి ఎదురెల్లిన చరిత్ర బిగిపిడికిలి పి.డి.ఎస్.యుదన్నారు.క్యాంపస్ గోడల మధ్య మొదలైన స్వరం జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై అణిచివేతకు వ్యతిరేకంగా వందలాది బిగిపిడికిళ్లు విస్ఫోటనం చెందించి తెలుగు నేలపై శ్రీపాద శ్రీహరి,కోలా శంకర్,చేరాలు, సాంబయ్య,వరహాలు,రంగవల్లి,స్నేలత వంటి అమరవీరులు విద్యార్థుల హక్కుల కోసం రాజహింసను ఎదిరించి తమ జీవితాలను అర్పించారన్నారు.వారి త్యాగాలు వేలాది,లక్షలాది విద్యార్థులను పోరాటంలో భాగస్వామ్యం చేసిందనీ త్యాగాల దారిలో ఐదు దశాబ్దాలుగా సామ్రాజ్యవాద సంస్కృతిని వ్యతిరేకిస్తూ,శాస్త్రీయ విద్య సాధనకై పోరాడుతూ,సమానత్వ విద్య కావాలని నినాదిస్తూ,సమ సమాజ స్థాపనకై ఆవిరమంగా పి.డి.ఎస్.యు పోరాడుతున్నాడన్నారు.అట్లాగే ప్రస్తుతం విద్య రంగంలో జరుగుతున్న దోపిడికి గుర్తై,ప్రభుత్వ విద్యపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు నాణ్యమైన విద్య కోసం ప్రైవేటు,కార్పొరేట్ లను ఆశ్రయిస్తున్నారనీ పాఠశాల స్థాయి నుండి ఫౌండేషన్ల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రూ.50 వేల నుండి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్న పాఠశాలలు ఉన్నాయన్నారు.ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉంటే మధ్యతరగతి కుటుంబాలు ఒక సంవత్సరం విద్యపై ఎంత ఖర్చు చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చి,ఫీజులను నియంత్రించకుండా వారికే వతస్సు పలకడం చేత నేడు విద్య కొనలేని స్థితికి,మార్కెట్ నెట్టి వేయబడిందనీ అన్నారు.సమాజాన్ని మేల్కొల్పుకై రాష్ట్ర స్థాయి విద్య,వైజ్ఞానిక శిక్షణ తరగతులను నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వర్ గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, మేధావులు,ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్,జిల్లా అధ్యక్షులు వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,జిల్లా సహాయ కార్యదర్శి రాజు,జిల్లా నాయకులు,అనూష,అఖిల,శ్రీకాంత్ తో పాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

## సజనాపూర్ లో బడిబాట



**దామరగిద్ద,జూన్04(సూర్యరేఖ):**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపిపిఎస్ సజనాపూర్ లో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది.ప్రియ ప్రైమరీ స్కూల్ ఎంపిపిఎస్ సజనాపూర్ గ్రామంలో రమేష్ గ్రామస్తులతో వయస్సుల పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అవగాహనా కల్పించారు.ప్రభుత్వ బడుల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు,మధ్యాహ్నం భోజనం,యూనిఫామ్ వంటి సదుపాయాలను ప్రభుత్వమే అందిస్తుందని గుర్తు చేశారు.నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ద్వారానే అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్,సంధ్య టీచర్లు విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్ అందించారు.

## ఘనంగా నర్ర గిరి కుమారుడు నర్రా కల్యాణ్ జన్మదిన వేడుకలు..




**రాజేంద్రనగర్,జూన్04(సూర్యరేఖ)** సీపీఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి కుమారుడు నర్రా కళ్యాణ్ నిండు నూరళ్లు సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు.నర్రా కల్యాణ్ తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా గురువారం నర్రగిరి నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్రా యాదగిరి,నర్రా జిలేబి శీను,నర్రా రామారావు,నర్రా బాబు,నర్రా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని అక్రమ రేషన్ బియ్యం దందా..







**జన్నారం,జూన్04(సూర్యరేఖ):**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అఖిల్ మహాజన్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆదిలాబాద్ జిల్లాలో చాలావరకు అక్రమ దందాలు అరికట్టబడ్డాయని చెప్పడంలో సందేహం లేదు.ఆదిలాబాద్ ఇంద్రవెల్లి గుడిహత్నూర్ లో నడిచేటటువంటి అక్రమ రేషన్ బియ్యం దందా,డ్రగ్స్,జూదం,బెట్టింగ్ లో పూర్తిగానే అరికట్టడంలో అఖిల్ మహాజన్ గొప్ప విజయం సాధించారు.కానీ ఇక్కడ కొంతమంది ఆ ప్రాంతంలో అక్రమ రేషన్ బియ్యం దందా నడవకపోవడంతో ఉట్నూర్ బేసిపేట్,ఉడుంపూర్ ప్రాంతాలలో రూపాయలు రూ.8 నుండి రూ.పది రూపాయల కిలో చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేసి జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఓ వ్యక్తికి కిలో రూ.22 నుండి రూ.25 రూపాయల చొప్పున అమ్ముతూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.ఇందన్ పెల్లి,కలమడుగు అటవీశాఖ చెక్ పోస్టుల వద్ద వాచర్లకు మామూలు ఇస్తూ ఆటో పెద్ద పెద్ద ట్రాలీలలో అక్రమ రేషన్ బియ్యాన్ని ఉట్నూర్ మండలం నుండి జన్నారం వయా పాండాపూర్ మీదుగా బీర్పూర్ తరలి వెళ్తున్నట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేసి అక్రమ రేషన్ బియ్యం ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.అక్రమ రేషన్ బియ్యం సప్లై చేసే ఓ వ్యక్తిని మా ప్రతినిధి ప్రశ్నించగా ఈ ప్రాంతాల మీదుగా వెళుతున్నప్పుడు సంబంధిత అధికారులకు నెలవారి మామూలు కడుతున్నామని ఆరోపించడం శోచనీయం.ఇదే విషయమై ఓ సంబంధిత అధికారిని మా ప్రతినిధి ప్రశ్నించగా అక్రమ రేషన్ బియ్యం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నట్లు ఇంతక ముందు కూడా మాకు సమాచారం వచ్చింది.వారిపై గట్టిగా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని వారు డబ్బులు ఇస్తున్నామన్న ఆరోపణలు అబద్ధమని తెలిపారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713